Entered
ప్రజాశక్తి ఆదివారం అనుబంధం

ఆగస్టు 6, 2006

బలిపీఠంపై లెబనాన్

హ్యాపీ బర్త్‌డే

(6.8.2006 నుంచి 12.8.2006 వరకు)

శాంతి
ఆగస్టు-6
సీత-గురుమూర్తి
మర్రిపల్లి-విజయనగరం

ఎ.మేఘన
ఆగస్టు-8
గాయిత్రి-రవికుమార్
పెద్దమందడి-మ॥నగర్

ఎం. విశాలాక్షి
2సం॥, ఆగస్టు-10
ఇంద్ర-యాదయ్య
భూపేష్‌గుప్తనగర్-హైదరాబాద్

ఎస్. తేజేష్
1సం॥, ఆగస్టు-12
జ్యోతి-వెంకటాచారి
బాలెంల-నల్లగొండ

సంతోష్ సిద్ధార్థ
1సం॥, ఆగస్టు-12
శిరీష-చినబాబు
నిడమర్రు-ప॥గో॥

నేహా తైసిన్
నిఖిత్‌తైసిన్-నజీరుద్దిన్
కొడిమ్యాల-కరీంనగర్

కే. సహన
రజిత-శ్రీనివాస్
భువనగిరి-నల్లగొండ

కె. నవ్యశ్రీ
కల్యాణి-శ్రీను
ఉప్పరిగూడెం-ఉండి

సిహెచ్. గీతశ్రీ
మహాలక్ష్మి-శ్రీమన్నారాయణ
పాలమూరు-ప॥గో॥

పి. శ్రీవిద్య
2సం॥ఆగస్టు-2004
మాలతి-జనార్ధన్
కోవూరు-నెల్లూరు

మోనితశ్రీ
అనూరాధ-రఘుబాబు
దెందుకూరు-ఖమ్మం



వైద్యులకు సమయపాలన అవసరం

మన అతిథి గురించి...

పేరు	:	డబ్ల్యు. సీతారాం
పుట్టినతేదీ	:	13-7-1948
స్వస్థలం	:	నెల్లూరు
విద్య	:	12వ తరగతి వరకూ నెల్లూరులో వి.ఆర్. పాఠశాల, ఎంబిబిఎస్, ఎంఎస్ జనరల్ సర్జన్ కర్నూలు మెడికల్ కాలేజీలో, ఎంసిహెచ్ న్యూరోసర్జన్ హైదరాబాద్‌లోని గాంధీ మెడికల్ కాలేజీలో.
ఉద్యోగం	:	1976లో కర్నూలు మెడికల్ కాలేజీలో న్యూరోసర్జన్ ట్యూటర్‌గా ప్రవేశం. 1978-80 మధ్య కాలంలో హైదరాబాద్‌లో గాంధీ మెడికల్ కాలేజీలో పనిచేసిన అనంతరం రిటైరయ్యే వరకూ కర్నూలు మెడికల్ కాలేజీలోనే ప్రొఫెసర్‌గా, హెడ్‌ఆఫ్‌ది డిపార్టుమెంటుగా పనిచేశారు.
ఆశయం	:	మెరుగైన వైద్యసేవలందించడం.
తృప్తి	:	30 ఏళ్లపాటు వృత్తిలో ఉంటూ మంచి డాక్టర్‌గా ప్రజల మన్ననలు పొందడం. కర్నూలు నుండి గుంటూరు ఆస్పత్రికి తనను బదిలీ చేసినపుడు ఇక్కడి ప్రజలు, రాజకీయ పార్టీలు, అధికార యంత్రాంగం బదిలీ నిలిపివేయాలని ఆందోళనలు చేపట్టడం.

ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే వైద్య వృత్తిలో నైతిక విలువలు దిగజారుతున్నాయి. ఎప్పుడైతే ప్రభుత్వ ఆస్పత్రుల్లో మంచి సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిది. అప్పుడు వైద్యవిధానం కూడా బాగుంటుంది. నర్సులు, డాక్టర్ల సంఖ్య పెంచాలి. ల్యాబ్‌లు, పరికరాల కొరత లేకుండా చూడాలి. ప్రధానంగా ఇవన్నీ కొరతగా ఉండడంతోనే పేదలు ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయిస్తున్నారు. వృత్తిరీత్యా సమయపాలన పాటించే వైద్యులను ప్రజలెప్పుడూ ఆదరిస్తారు. అభిమానిస్తారు. అలా లేని డాక్టర్లు ప్రజల అభిమానానికి పాత్రులు కాలేరు. ప్రభుత్వం మన సేవలకు జీతం ఇస్తున్నప్పుడు దానికి న్యాయం చేయాలి కదా! ఒక్క వైద్య రంగమే కాదు ఏ రంగంలోనైనా పాలకుల చిత్తశుద్ధిని బట్టే ప్రజలకు మేలు జరుగుతుంది. విలువల గురించి మాట్లాడేవారి సంఖ్య, ప్రశ్నించేవారి సంఖ్య బాగా తగ్గింది.

ఈ సంచికలో...

టపా ... 2

టర్నింగ్ పాయింట్ ... 4

సలహాలు ... 5

ఇంటి సంగతులు ... 6

క్యాంపస్ ఛాట్ ... 10

సినిమా కబుర్లు ... 11

బాలనేస్తాలు ... 12

అట్టమీది కథ ... 14

సెన్సూ కామన్ సెన్సు ... 20

ఇలా వుందామా... 7

ఆదర్శం



కథ 18

కసాయి

ఇంకా...

సీరియల్ 8

తెలుగుగడ్డ

ఆరోగ్యం ... 17

సమీక్షణం ... 21

మనసా... తెలుసా ... 22

అవీ...ఇవీ ... 23

కొత్త పుస్తకాలు ... 24

కవికోకిల

ఈ వారం 'స్నేహ' సంచికలో 'టర్నింగ్ పాయింట్' శీర్షికన ప్రచురించిన గబ్బిలం 'జాషువా' బాగుంది. కవికోకిల బిరుదాంకితుడైన గుర్రం జాషువాగారు రచించిన గబ్బిలం, ఫిరదౌసి కవితాసంపుటాలు ఆయన రచనాకాశాన స్వేచ్ఛగా ఎగురవేసిన కీర్తి బావుటాలు. సాహిత్యం పట్ల జాషువాగారికి జిజ్ఞాస ఎక్కువ. ఆ సాహిత్య పటిమ వల్ల కవితాసంకలనాలు, రచనావ్యాసాంగాలు సాహిత్య ప్రసంగాలు చేశారు. ఆ ఫలితంగా కవితకు, సాహిత్యానికి ఎనలేని కీర్తి ప్రతిష్టలను అర్జించిపెట్టారు. ఆ ఘనత ఒక్క గుర్రంజాషువాకే దక్కుతుంది.

మేడూరి సత్యనారాయణ, ఖైరతాబాద్, హైదరాబాద్

వెలుగు రేఖ

సినిమా కబుర్లు శీర్షిక బాగుంది. కుటుంబ జీవితానికి నిండుతనం చేకూర్చేది షష్టిపూర్తి అంటూ రంగనాథ్ చెప్పిన కబుర్లు అలరించాయి. కవర్‌స్టోరీ సృష్టికి ప్రతిసృష్టి టెస్ట్‌ట్యూబ్ బేబీ ఆసక్తికరంగా ఉంది. సంతానం కోసం పరితపించే వారికిది నిజంగా వెలుగు రేఖ. చిన్నారి చిత్రకారులు శీర్షిక ద్వారా పిల్లల్లో చిత్ర కళను ప్రోత్సహిస్తున్నారు. బాలనేస్తాలు శీర్షిక బాగుంది.

రామచంద్రం,
హైదరాబాద్

అపురూప సమాచారం

23వ తేదీ ఆదివారం అనుబంధం 'స్నేహ' అట్టమీది కథ "సృష్టికి ప్రతిసృష్టి టెస్ట్‌ట్యూబ్ బేబీ" అంశం ఎంతో ముఖ్యసమాచారంతో ముందుకొచ్చింది. ఎన్నో వైద్యగ్రంథాలు తిరగేస్తేగాని దొరకని అపురూప సమాచారం ఈ వ్యాసం ద్వారా మాకు లభించింది. ఈ వారం 'సమీక్షణం' ద్వారా 'కార్పొరేట్' వ్యాపార దుర్మార్గాన్ని బయల్పరిచారు. సామాజిక అంశాలను ప్రధానాంశాలుగా తీసుకుని చక్కని కార్టూన్లు అందించడం అభినందనీయం. ప్రతివారమూ మీరందిస్తున్న కార్టూన్లు చాలా బాగుంటున్నాయి. 'సినిమా కబుర్లు' ద్వారా రంగనాథ్‌గారిని కలుసుకోవడం మాకు చాలా ఆనందంగా ఉంది. 'ఈ చదువులు మాకొద్దు' అన్న సినిమాలో పరిస్థితుల దృష్ట్యా మనస్థాపానికి గురైన పిచ్చివారి పాత్ర గుర్తొచ్చి ఆయన జ్ఞాపకాలలో కాసేపు తడిసిపోయాం. మిగతా అంశాలన్నీ అలరిస్తూనే ఉన్నాయి.

నేమాన సుభాష్‌చంద్రబోస్,
ఇలిసిపురం, శ్రీకాకుళం టౌన్

విలువ

'సెన్సు కామన్ సెన్సు' శీర్షికలో 'మూతలు' నేటి యువత మనస్తత్వాన్ని తెలియజేసింది. గుప్పిట మూసి ఉన్నప్పుడే దేనికైనా విలువ అని చెప్పిన తీరు బాగుంది. కథ బాగుంది. సమీక్షణం ఆసక్తికరంగా సాగింది. కార్పొరేట్ వ్యాపార దుర్మార్గాన్ని కళ్లకు కట్టినట్లు చెప్పాడు రచయిత. పట్టును నరాల రిపేరుకు ఉపయోగించవచ్చని చదివి చాలా ఆశ్చర్యపోయాం. 'విజ్ఞాన వీచిక' శీర్షిక ద్వారా ఆసక్తికరమైన విషయాలు తెలుసుకుంటున్నాం.

వి. సుజాత,
ప్రొద్దుటూరు, కడప

మనసు

'ఇంటి సంగతులు' శీర్షిక చాలా ఆసక్తికరంగా ఆకట్టుకుంటోంది. ముఖ్యంగా మనసు మన ఆధీనంలో లేనప్పుడు అనుకున్న విజయాన్ని సాధించలేం. పదును లేని ఆలోచనలకు అద్దంపట్టేలా సమస్యల పరిష్కారమార్గం చూపిస్తున్నారు. 'కలం స్నేహం' శీర్షిక అద్భుతంగా ఉంది అనుటలో ఏమాత్రమూ సందేహం లేదు.

గీత, వరంగల్

సామాజికాంశాలు

'తెలుగు గడ్డ' సీరియల్ చాలా ఆసక్తికరంగానూ, ఉత్కంఠ భరితంగానూ సాగుతోంది. యాదవ రెడ్డి, ప్రతాపరెడ్డిల చొరవ వల్ల తెలుగుగడ్డ ప్రజలు చైతన్యవంతులవ్వడం చాలా ఆనందకరం. వారంతా కలిసికట్టుగా రజాకార్లను తిప్పికొట్టారు. కార్టూన్లు సామాజికాంశాలకు దర్పణాలుగా ఉన్నాయి.

రమ్య, తూర్పుగోదావరి.

బాగుంది

జూలై 23 సంచికలో వచ్చిన 'అక్షరాల్లో దగ్ధమై' పుస్తక సమీక్ష చాలా బాగుంది. కొన్ని పదాలను ఉటంకించడం ద్వారా ఆ కవితాసంకలనాన్ని చదవనివారిక్కూడా చదివిన అనుభూతి కలిగేలా దాన్ని సమీక్షించారు వొరప్రసాద్‌గారు. కాకపోతే ఆబ్లిక్‌లు ఎక్కువైన అనుభూతి కలిగింది. ఆబ్లిక్‌లేకున్నా అదే అర్థమొచ్చేదగ్గర కూడా వాటిని ఉపయోగించారన్న భావన కలిగింది.

మురళి, వరంగల్

ఓ వరం

పిల్లలు లేని తల్లిదండ్రులకు కృత్రిమ గర్భధారణ ఒక వరం లాంటిదనడంలో సందేహం లేదు. దీనిపై చాలామందికి అపోహలున్నాయి. ఫలితంగా కొందరు తల్లిదండ్రులు ఈ పద్ధతిని అవలంభించడానికి వెనకడుగేస్తున్నారు. ఇటువంటి వారి అపోహలను పోగొడుతూ, కృత్రిమ గర్భధారణలోని ప్రయోజనాలను వివరిస్తూ ఈ వారం అట్టమీదికథ "సృష్టికి ప్రతి సృష్టి" చాలా విషయాలను తెలియజేసింది.

వేణు, కరీంనగర్

రూ.510/-ల ఇంగ్లీష్ కోర్సు రూ.150/-కే

లేటెస్ట్ టెక్నాలజీ సహాయంతో



మొత్తం మూడు డివిజన్ల ప్రత్యేక ఇంగ్లీష్ కోర్స్

డివిజన్-1	డివిజన్-2	డివిజన్-3	
రూ.130/-	రూ.170/-	రూ.210/-	రూ.510/-

డివిజన్-1 ABCD ల నుంచి ఇంగ్లీష్ చదవటం, రాయటం, నేర్పుతూ, ప్రతి ఒక్కరికీ కావలసిన స్థాయిలో స్టాండర్డ్ ఇంగ్లీష్ నేర్పబడుతుంది. ఈ కోర్స్ ఫీజు రూ.130/-

డివిజన్-2 తప్పులు లేకుండా ఇంగ్లీషు రాయుటకు కావలసిన ఆంగ్ల వ్యాకరణం పరిపూర్ణంగా సులభ సూత్రాలతో చాలా ఈజీగా నేర్పబడుతుంది. ఈ కోర్సు ఫీజు రూ.170/-

డివిజన్-3 ఎంతో సులభంగా, ఏ సందర్భంలోనైనా తడబడకుండా, తప్పులు లేకుండా, మంచి నీళ్ళు తాగుతున్నట్లుగా మంచి ఇంగ్లీషు మాట్లాడటం నేర్పబడుతుంది. ఈ కోర్సు ఫీజు రూ.210/-

రూ.150/-కే

ఇవన్నీ!

ఇంగ్లీష్ నేర్చుకోవడం ఇంత ఈజీనా!...

నేను ఒకసారి రైలులో ప్రయాణిస్తున్నాను. నా ప్రక్క సీటులోని వ్యక్తి స్టూడెంట్స్ ఇంగ్లీష్ ఇన్‌స్టిట్యూట్ వారి పుస్తకాలు చదువుతున్నాడు. నేనూ టైంపాస్ కొరకు ఒక బుక్ తీసుకొని చదివాను. అంతే! నాకు ఆశ్చర్యంవేసింది. "ఇంగ్లీష్ నేర్చుకోవడం ఇంత ఈజీనా!..." అనిపించింది. నేనూ పుస్తకాలు తెప్పించుకుని చదివి ప్రస్తుతం నేను చక్కగా ఇంగ్లీష్‌లో మాట్లాడుతున్నాను.

- కె.కమలాకరరావు, విజయవాడ.

ఇదొక డిఫరెంట్ కోర్స్!

డిగ్రీవరకు చదివిన నేను ఇంగ్లీష్‌లో మాట్లాడలేకపోయేవాడిని, నా మిత్రుని వద్ద ఈకోర్స్ బుక్స్ చూశాను. ఇంగ్లీష్ ఫ్లూయెన్సీకి కరక్ట్‌గా ఉపయోగపడే బుక్స్ యివి. 'ఇదొక డిఫరెంట్ కోర్స్' అని నాకు అనిపించింది.

- వి.కె. రాజు, రాజమండ్రి.

కోర్స్ అద్భుతంగా ఉంది!

అవును! ఈ ఇంగ్లీష్ కోర్స్ చాలా అద్భుతంగావుంది. ఎందుకంటే, బాగా చదివినవారికే కాక, కొద్దిగా చదువుకున్న వారికి కూడా అర్థమయ్యేరీతిలో చెప్పిన విధానం చాలా బాగుంది.

-కె.సురేష్, హైదరాబాద్.

ఎక్కడా చూడలేదు

నేను డిగ్రీ వరకూ చదివాను. అయినా ఇంగ్లీష్ మాట్లాడలేక పోయేవాడిని. సులభంగా ఇంగ్లీష్ నేర్చుకోండి అని ప్రకటన చూసి కోర్స్ కొన్నాను. నిజానికి నేను ఇలాంటి కోర్స్ బుక్స్ ఎక్కడా చూడలేదు.

- వై.చంద్రశేఖర్, విశాఖపట్నం.

సులభంగా వుంది

చాలా పుస్తకాలు చూశాను. ఇంగ్లీష్ నేర్పే విధానం ఆ పుస్తకాల్లో అర్థమయ్యేది కాదు నాకు. ఈ కోర్స్ కొని చదువుతుంటే, ఇంగ్లీష్ ఇంత సులభమా అనిపించేంతగా వుంది. చాలా సులభంగా ఇంగ్లీష్ నేర్చుకొన్నాను.

- జె.శ్రీనివాసులు, తిరుపతి.

STUDENTS' ENGLISH INSTITUTE

3730

POST BAG NO.8569, New No. 203, Habibullah Road, (Near: KodambakkamRly. Stn;) T.Nagar, Chennai - 17.

నాకు ప్రస్తుతం రూ.510/-లు విలువగలిగిన ఇంగ్లీష్ కోర్సు కేవలం రూ.150/-లకే వి.పి.పి. ద్వారా పంపించండి. పోస్ట్‌మేన్‌కి పైకం చెల్లించి ప్యాకెట్‌ని తీసుకుంటానని హామీ ఇస్తున్నాను.

Name: ....

Address: ....

....

....

....

.... Pincode

టర్నింగ్ పాయింట్

బ్యారేజీల కాటన్

పులి కల్యాణి

'జిహ్వాకో రుచి, పుర్రెకో బుద్ధి' అంటారు. బాల్యంలో పిల్లలకు కొన్ని వింత అలవాట్లు (?) వాటంతటవే రావచ్చు, వారసత్వం కావచ్చు. చుట్టూవున్న సమాజ ప్రభావం. మరి ఈ పిల్లవాడికి నీళ్ళంటే ప్రేమ. వర్షం కురిసినపుడు సన్నని కాలువలు పారుతుంటే చాలా సరదాగా చూసేవాడు. ప్రవాహానికి కాలువలో ఇసుక, రాళ్ళు లాంటివి అడ్డంపడితే వెంటనే వాటిని తొలగించేవాడు. ఆ అలవాటే ఆయన జీవితాన్ని మలుపుతిప్పి ఉజ్జ్వలం చేసింది.

1803 మే 15న ఇంగ్లండులో క్యాలేవెలీ కాటన్ దంపతులకు సర్ లీంచే కాటన్, జన్మించాడు. తన 15వ ఏటనే ఆయన కాడెట్‌గా ఎంపికయ్యాడు. అపుడు ప్రపంచంలో ఇప్పటి ప్రపంచబ్యాంకు, ఐఎమ్ఎఫ్, ఎడిబిల కన్నా బాహాటంగా, ముక్కుసూటిగా తన వ్యాపార కబంధ హస్తాలను చాచింది బ్రిటను. 'ఈస్టిండియా కంపెనీ' ఇంజనీరింగ్ సర్వీసు శిక్షణలో చేరి, ఆ కోర్సు పూర్తి చేశాడు. అందులో కాటన్‌ది అపూర్వమైన ప్రతిభ. ఆ మేధాశక్తిని గుర్తించినమీదట న్యాయంగానే 'రాయల్ ఇంజనీర్స్ సర్వీస్'లో నియమించబడ్డాడు. మొదట్లో సెకండ్ లెఫ్టినెంటు హోదా ఇవ్వబడింది.

1821లో భారతదేశంలో ఈస్టిండియా కంపెనీ తరపున పని చేయడానికి వచ్చాడు. మద్రాసు ప్రెసిడెన్సీలోని చీఫ్ ఇంజనీరు ఆఫీసులో ఒక సంవత్సరం పనిచేసి కాస్తంత అనుభవం సంపాదించాడు.

ఇక్కడో విషయం గమనించాలి. నీటి ప్రవాహం అడ్డులేకుండా ధారాపాతంగా సాగాలంటే 'ఇరుకు' చాలా అడ్డంకి. ఎక్కువ వేగంతో తక్కువ నీళ్ళు మాత్రమే పారగలుగుతాయి. అప్పటి భారత్, శ్రీలంకల మధ్య గల పాంబస్ కాలువను చూస్తే అది చాలా ఇరుగ్గా వుంది. అందులో భారీ షిప్పులు ప్రయాణించడానికి అనుకూలంగా లేదు. మొదటి కార్యక్రమంగా ఆ కాలువను వెడల్పు చేయించాడు కాటన్. దీనివల్ల కొన్ని వందల టన్నుల బరువుగల పడవలు కూడా వెళ్ళడానికి వీలయింది. కంపెనీ వారికి తమ సరుకుల్ని భారీగా తరలించడం, ఇక్కడి ముడి సరుకుల్ని భారీగా కొల్లగొట్టుకుని పోవడమే ప్రధాన ఆశయంగదా!

అపుడే కోయంబత్తూరు, తంజావూరుల్లో చిన్న చిన్న చెరువులకు, కుంటలకు మరమ్మతులు చేయించాడు. కావేరీ నదీ జలాలు వూరికే వృథాగా పోతున్నాయి. వాటిని సద్వినియోగం చేయడానికి భారీ ప్రణాళిక సిద్ధంచేసి, వరిసాగుకు ఉపయోగపడేలా చేశాడు. అదో జలయజ్ఞం. కాంట్రాక్టర్ల వ్యవహారం కాదు. రాజకీయాలు అసలు లేనేలేవు. వున్నదల్లా తన పరిజ్ఞానం. దానికి పరిమితులు, అవకాశాలను జతపరిచి పదిమందికి ఉపయోగపడే పథకాలను పూర్తి చేయాలనే ఆకాంక్ష, ఆరాటం ఆయన్ను ఊపిరి సలుపనివ్వలేదు.



కాటన్ కార్యదీక్షాపరుడు. మద్రాసులోని ఇరుకు రోడ్లను వెడల్పు చేయించాడు. రైలు మార్గాలను వేయించాడు. విశాఖ బీచిని మరమ్మతులు చేయించడంలో కాటన్ ఖ్యాతి దశదిశలా వ్యాపించింది.

అపుడు గోదావరి జిల్లాలో సాగు చాలా హీన దశలో వుండేది. పెద్ద చెరువులు లేనే లేవు. వర్షాధారం, మాగాణీ పరిమితులు చాలా తక్కువ. కాటన్ పరిస్థితిని సమీక్షించాడు. రాజమండ్రికి పది కిలోమీటర్ల దూరంలో రాతి ప్రదేశంలో ఒక చిన్న పూరిల్లు తీసుకుని కుటుంబాన్ని ఆ ప్రదేశానికి తరలించాడు. అక్కడ గలగల పారే గోదావరిని చూస్తుంటే మనసు ఆనందంతో పరవశించి పోయినా, పరవళ్ళు తొక్కుతూన్న ఆ అపార జలరాశి వలన పేదరైతులకు ఎలాంటి ప్రయోజనం లేదని, నీరంతా సముద్రం పాలేననే చేదునిజం ముల్లులా మనసులో గుచ్చుకునేది.

ఆ రోజుల్లోనే రెండు కోట్ల ఇరవై లక్షల రూపాయలతో 1857లో ధవళేశ్వరం వద్ద గోదావరి నదిపై ఆనకట్ట నిర్మించాడు. జేబులు నింపుకునే కాంట్రాక్టర్లు లేరు. కమీషన్లకు ఎగబడే రాజకీయ నాయకులు లేరు. దాంతో ఉభయ గోదావరి జిల్లాలలోని సారవంతమైన పది లక్షల ఎకరాల భూమి మొదటిసారిగా సాగుకి వచ్చింది. అక్కడి రైతుల జీవనవైఖరి, ప్రమాణాలు వెంటనే మారిపోయాయి. రైతుకు గుండె నిబ్బరం పెరిగింది. దర్పంగా తలెత్తుకుని తిరిగే స్థితి వచ్చేసింది.

తర్వాత విజయవాడ వద్ద కృష్ణానదిపై ఆనకట్ట నిర్మించాడు. దాంతో డెల్టా రైతుల జీవితాలే మారిపోయాయి. పేద ప్రజల జీవిత విధానాన్ని మార్చివేసేది భూమి. దానికి కావల్సింది సేద్యపునీరు.

నీటి కాల్వలకు అడ్డుపడే అంశాలను బాల్యంలోనే అతిశ్రద్ధగా మనసులో భద్రపరుచుకున్న వ్యక్తికి, ఆ కాలువలకు ఎట్లా అడ్డుకట్ట వేయాలో క్షుణ్ణంగా అవగతమైంది. అదే కాటన్‌లోని గొప్పదనం. కృష్ణా, గోదావరి జలాల నీరు వృథాగా సముద్రంలో చేరకుండా అశేష ప్రజానీకానికి ఉపయోగపడేలా చేసినందుకే 1860లో బ్రిటిషు ప్రభుత్వం ఆయనకు 'నైట్' హోదాను ప్రధానం చేసింది.

స్వాతంత్ర్యం వచ్చిన చాన్నాళ్ళకు 1980లో ధవళేశ్వరం ఆనకట్టను ఆధునీకరించారు. దానికి 'కాటన్ బ్యారేజి' అని పేరుపెట్టి వూరుకున్నారు. ఆయన శిలా విగ్రహాన్ని మాత్రం హైద్రాబాద్ ట్యాంకుబండు మీద తెలుగువెలుగుల మూర్తి నిక్షిప్త కళా ప్రాంగణంలో వెలయింపచేశారు. 1899 జులై 14న ఇంగ్లండులో ఆయన కన్ను మూశారు.

ఇవేవీ కాటన్‌దొరకు నివాళులు కావు. ధవళేశ్వరం వద్ద ప్రజలు కట్టిన గుళ్ళలో రైతులు ఇప్పటికీ సంక్రాంతి పర్వదినాన అశేషంగా పూలతో, నిండు మనసుతో నివాళులర్పించడమే ఒక మధురానుభూతి. ఆయన సేవాతత్పరత, పట్టుదల, రైతు సంక్షేమంపట్ల ఆ విదేశీయునికి వున్న అనురాగాల్లో రాజకీయ నాయకులకు ఒక్క శాతమైనా వుంటే రైతులోకం వీరికీ నివాళులర్పిస్తుంది!

*

వెంటనే కేసు వేయండి

మా వివాహం 1970లో జరిగింది. నా భర్త ఇసిఐఎల్‌లో ఉద్యోగి. అతని దుష్ప్రవర్తన వల్ల మా ఇద్దరి మధ్య తగాదాలయ్యాయి. ఇరుకుటుంబాల వారూ పెద్దలను సంప్రదించారు. వారందరి సమక్షంలో మేం విడిపోయాం. నా భర్త తన జీతంలో సగభాగం నాకు ఇచ్చేట్లుగా కాగితం రాసిచ్చాడు. కానీ ఇంతవరకూ అతడు నాకు ఎటువంటి సహాయమూ చేయలేదు. అతను ఇంకో పెళ్లి చేసుకున్నాడని తెలిసింది. వచ్చేనెలలో అతడు రిటైర్ కాబోతున్నాడు. రిటైర్‌మెంట్ బెనిఫిట్‌లో సగం వాటా ఇస్తానని రాశాడు. నాకు జీవితం గడవడం చాలా భారంగా ఉంది. నాకు దయచేసి సలహా ఇవ్వగలరు.

కమలమ్మ, హైదరాబాద్

తన జీతంలో మీకు సగభాగం ఇస్తానని పెద్దమనుషుల మధ్య ఒప్పందం కుదుర్చుకున్నారు. ఇది అమలు కాలేదు. మీరు వెంటనే స్పందించాల్సింది. అప్పుడే కోర్టుకెళ్లాల్సింది. ఇప్పటికైనా కోర్టులో మెయింటెనెన్సు కేసు వేయండి. దానితోపాటు రిటైర్‌మెంట్ బెనిఫిట్స్‌ను తీసుకోకుండా ఇంజక్షన్ పొందవచ్చు. మీరు వెంటనే కేసువేయగలరు. అతడు రిటైర్మెంటు డబ్బులు తీసుకొనక ముందే కేసు వేస్తే ఎరియర్స్ పొందవచ్చు.

జి.ఎల్.నరసింహారావు
హైకోర్టు న్యాయవాది

ఫిర్యాదు చేశాం... చర్య తీసుకోలేదు

పోలీసువారు కంప్లయింటు రిజిష్టర్ చేయకపోతే హైకోర్టులో 25వేలు జరిమానాగా వేస్తారని ఈమధ్య పేపర్లో చూశాను. గతంలో మా మిత్రుడిపైన ఎవరో దాడి చేశారు. మేం లోకల్‌పోలీసులకు ఫిర్యాదు చేశాం. వారు ఎటువంటి చర్యా తీసుకోలేదు. ఇప్పుడు మేం ఏం చేయాలి? హైకోర్టులో కేసు వేయవచ్చా? ఎంత ఖర్చవుతుంది?

నవీన్, బయ్యారం.

మీరు గతంలో అన్నారు కానీ ఆ దాడి ఎప్పుడు సంభవించిందో చెప్పలేదు. సాధారణంగా పోలీసువారు కంప్లయింట్ తీసుకుని, కేసు రిజిష్టర్ చేయాలి. అది వారి బాధ్యత. అలా చేయనట్లయితే పై అధికారులకు ఫిర్యాదు చేయాలి. అప్పటికీ వారు చర్య తీసుకోకపోతే హైకోర్టులో రిట్‌పిటిషన్ వేయవచ్చు. పోలీసులు దరఖాస్తు తీసుకోగానే వారినుండి తగు రశీదు పొందవలసి ఉంటుంది. వకీలును బట్టి ఫీజు ఉంటుంది.

(హిరోషిమా, నాగసాకీ నగరాలపై ఆగస్టు 6, 9 తేదీలలో అణుబాంబు దాడులు జరిగిన సందర్భాన్ని పురస్కరించుకొని)

'మారణహోమం'

ఈ అనంత భువన భూగోళంలో
ఖండ ఖండాంతరాల సీమల్లో
వినువీధుల భూతలస్వర్గం
హిరోషిమా, నాగసాకీ నగరుల
జీవితం!
అడుగడుగున
ఒక్కపెట్టున
వేయి పావురాలు
నింగికెగసిన వేళ!
మహానగరు వీధులలో
మారణహోమ హోరులలో
ప్రతిధ్వనులై
మారుమ్రోగిన వేళ !
తొలిబాంబుల స్వైరవిహారం
తాకిడులకు ఆకాశపు హార్మోనియం
ఒక్క ఉరుకున ఉప్పెనలా కుప్పకూలి
మరుభూమిగ సలిపిన వేళ !
అసంఖ్యాకుల మానవ ప్రాణాలు
అణుక్షణంలోనే భస్మీపటలమై
అనంతవాయువుల్లో కలిసిపోయి
శ్మశాన వాటికగ మారిన వేళ !
పొగలై సెగలై
చరిత్ర శిథిలాలై
వీరస్మృతుల శాంతికి
సమరం చాటిన వేళ !
గగనతలంలో తపాకీల విన్యాసం
నలుబది వసంతాలు నిండిపోయిన
చిరస్మరణీయుల సమరసంకేతం
నగరబావుటాలుగా రెపరెపలాడిన
వేళ !
భారతదేశపు శాంతికపోతం
ప్రగతిపథానికి మార్గదర్శకమని
విశ్వశాంతి అలీనోద్యమమే
బాటయని
ప్రపంచ దేశాలకు చెప్పిన వేళ!

- కె.వి. ఎల్.ఎస్.శర్మ

ఇంటి సంగతులు

రుక్మిణి

కాలుష్యం

"జ్వరం తగ్గిందా లలితా... కాస్తంత కులాసాగా కనిపిస్తున్నావ్? అరె... తలపోటు కూడా పోయినట్లుంది. తలకి కట్టిన గుడ్డ కూడా పీకేశావ్. అన్నట్లు ఏ డాక్టర్ దగ్గరకు వెళ్లావ్? ఏం మందులు వాడేవే?" అంటూ సరళ లలితను పరామర్శించసాగింది.

సరళ బ్యాంకులో పని చేస్తోంది. లలితావాళ్ళ ఎదురింట్లోనే ఆవిడుండేది. ఆవిడకు పిల్లల్లేరు. లలితకిద్దరు పిల్లలు. అమ్మాయికి అయిదేళ్ళు. అబ్బాయికి మూడు.

లలిత సమాధానం చెప్పకుండా లేచి, కిటికీలోంచి రోడ్డువైపుకి చూపించింది. అక్కడో బావి ఉంది.

లలిత పకపకా నవ్వింది.

సరళ తెల్లబోయింది.

"అదేంటి? నేను డాక్టరును. మందుల గురించి అడిగితే నుయ్యిని చూపిస్తావేం?" అంది అమాయకంగా.

"చూడు సరళా..! మనం తెలిసో, తెలియకో, గారాబం వల్లనో అనుకోకుండా కొన్ని పొరపాట్లు చేస్తుంటాం. దాని ఫలితం రెండురోజులనుండి అనుభవిస్తున్నాను"

"అదేంటి?" సరళ తెల్లముఖమేసుకుని అడిగింది.

అదా మొన్న ఎగ్జిబిషన్‌కు పోయినపుడు మా రాక్షసులిద్దరూ అక్కడ కొత్తరకం బూరలుంటే కొనమంటూ మారాం చేశారు. అవి చూడ్డానికి చాలా అందంగా ఉన్నాయి. సరేనని చెరోటి కొనిచ్చాను. అపుడేమీ అనిపించలేదు. ఇంటికి వచ్చాక వాళ్లు ఊదడం మొదలుపెట్టిన తరువాత వాటి తఢాకా ఏంటో తెలిసొచ్చింది. ఈ పిల్ల రాక్షసులు రెట్టించిన ఉత్సాహంతో రెచ్చిపోయి ఒకటే ఊదడం... అవి భయానకంగా మోగుతుంటే నాకు గుండె దడా, తలలో అలజడీ.. దాంతో ఒకటే జ్వరం తగులుకుంది. ఆపమంటే ఆపరుగదా! అన్నం తినే సమయంలో కూడా వాటిని పక్కనే పెట్టుకుని భోజనం కాగానే మళ్లా తగులుకుంటున్నారు. బొత్తిగా ఆపరు. దాంతో నేను మంచానపడ్డాను. మా ఆయన క్యాంపుకు పోయారుగదా. ఎంత ఆలోచించినా నా తలనొప్పికీ, ఒళ్లు తిరుగుడుకీ... జ్వరానికీ... కారణం దొరకలేదు. రాత్రి అసలు విషయం తట్టింది. ఇద్దరూ వాటిని పక్కలో పెట్టుకునే పడుకున్నారు. చప్పుడు చేయకుండా వాటిని తీసి బావిలో పడేశాను. పొద్దున్నే లేచి ఓ రాగం తీసి నాలుగ్గంతులేసి వూరుకున్నారు" అని చెప్పి లలిత గలగలా నవ్వింది.

నిజమే కదా!

వాతావరణంలో ధూళి... వాహనాలు... ఫ్యాక్టరీలు... వదిలే పొగతో కార్బన్‌మోనాక్సైడ్, సల్ఫర్‌డయాక్సైడ్ లాంటి వాయువులవల్ల ఏర్పడే కాలుష్యం ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుందనడంలో సందేహంలేదు. కానీ చాలామంది గమనించని అంశం ధ్వని కాలుష్యం... కొన్ని డెసిబుల్స్ వరకే మన నాడీవ్యవస్థ తట్టుకుంటుంది. అవి దాటిపోతే దాని ఫలితం ఘోరమైందే. మనకు తెలీకుండానే చాలా డీలా పడిపోతాం.

చెవులు చిల్లులు పడే దీపావళి టపాసుల శబ్దకాలుష్యాన్ని నివారించేందుకు కలకత్తాలో ఆటంబాంబులాంటి వాటిని నిషేధించిపారేసింది. ఉత్సవాల్లో మైకుల గోలను హైదరాబాద్‌లో నియంత్రించింది. రోడ్డుమీద వాహనాల హారన్లశబ్దం. సైలెన్సర్లు లేకుండా చేసే టపటప శబ్దాలను చాలా ప్రమాదకరమైన పరిస్థితులకు దారి తీస్తుంది. కొద్దిసేపువరకే భరించగలం. ఉందికదా అని డిజిటల్ సౌండ్ సిస్టంలలో రెండువేల వాట్లవరకూ శబ్దం తగిలిస్తే జనం చచ్చూరుకుంటారు.

పురాతనకాలంలో చైనా, జపాన్‌లలో అతిభయంకరమైన శిక్ష... ఖైదీలను ఒక పెద్దగుంటలో పెట్టి దాన్ని కర్ర సుత్తులతో బాదేవారు. ఆ దెబ్బలకు లోపలి ఖైదీల చెవుల్లోనుండి, ముక్కుల్లో నుండి రక్తంకారి చచ్చూరుకుండేవారట. కనిపించని, వినిపించే ఈ శబ్దకాలుష్యాన్ని గురించి చాలామంది పట్టించుకోరు.

శబ్దకాలుష్యం కూడా భయంకరమైనదే. 'సుత్తికొడుతున్నాడురా' అని వాడుతాం అంటే అవతలివ్యక్తికి ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా ఏకధాటిగా లొడలొడా... పెద్దగొంతుతో ఎవరైనా వాగుతుంటే భరించగలమా?

మా పక్క వీధిలో లంఖిణి పిన్నికి ఈ అలవాటు ఎక్కువ. ఆవిడ బావురుమని నోరు తెరచి మాటలకు తగులుకుందంటే ఇక పైకప్పు ఎగిరిపోవాల్సిందే. అందుకే ఆవిడతో పనున్నా సరే వాళ్ళింటికి వెళ్ళేందుకు చాలామంది జంకుతుంటారు. నాకైతే ఆ భయంలేదు. కారణం నేనెపుడైనా వాళ్ళింటికి పోవాల్సివచ్చినపుడు రెండు దూదివుండలు జాగ్రత్తచేసుకుంటాను. సమయంచూసి చెవుల్లో దూర్చుకుంటాను. అంతే...! ✻



ఆదర్శం

రతన్



"ఏం వెంకీ, దర్శనాల్లేవు? ఏంటి సంగతి?" అన్నాడు సంతోష్ కళ్ళెగరేస్తూ.

"మా పెద్ద తాతగారు చనిపోతే ఊరెళ్ళాల్సొచ్చింది"

"ఈ చావులు, తద్దినాలు బాస్‌కి చెబుదుగానిలేవోయ్, అసలు సంగతేంటి?"

"రిలయన్స్‌లో ఏదో వేకెన్సీ వుందంటేనూ.. అదెంత వచ్చేనో తెలీదు, ఈలోపే లీక్ చేయకండి ప్లీజ్" అన్నాడు గొంతు తగ్గించి.

"మరి మాకు టీ అయినా తెప్పించవా?" ఒకరి బనాయింపు.

"ఏడ్చినట్టుంది, ఇంకా ఇంటర్వ్యూ స్టేజ్‌కైనా రాలేదు.. అసలే ఇవాళ ఎర్లీగా వెళ్ళాల్సిన అవసరం వుంది, ఏం చెప్పి బయటపడాలా అని నేను బుర్ర బద్దలు కొట్టుకుంటుంటే.."

"ఏముంది, శ్యామ్‌గాడిలా చెప్పాపెట్టకుండ చెక్కేస్తే సరి"

"నాకంత నైపుణ్యం లేదురా బాబూ, దొరికిపోతే రేపొచ్చాకైనా సమాధానం చెప్పుకోవాలిగా"

"శ్యామ్ నెవరడుగుతున్నారు? వాడో ఫోర్‌ట్వంటీ.. లేటుగా వచ్చి ముందెళ్ళిపోతాడు" అన్నాడు రాజేష్.

"చాలా తొందరగా గ్రహించావే" అన్నాడు సంతోష్.

"ఎప్పుడో ఒకప్పుడొచ్చి పోవడం బెటర్. అసలే రాకుండా సంతకాలు చెక్కేసే ఘనులున్నారు" అన్నాడు రాజేష్.

అలా మొదలైన టాపిక్ ఇతర్ల అన్యాయాలచుట్టూ చక్కెర్లుకొట్టి తమ నిజాయితీని సెవెంటీ టూ బోల్డ్‌లో అండర్‌లైన్ చేసుకునే ప్రయత్నంతో ముగిసింది.

'ఏ దేశ చరిత్ర చూసినా ఏమున్నది గర్వ కారణం?' అన్నాడు శ్రీశ్రీ. అలాగే ఏ ఆఫీసులో చూసినా ఇలాంటి అరాచకం ఎంతోకొంత వుంటూనే వుంటుంది. పైన ఓ ముల్లుగర్ర చేతపట్టుకున్న ఆఫీసరుంటే తప్ప ఆటంకం లేని ఆగడాలు యధేచ్ఛగా సాగిపోతుంటాయి.

అంటే మనమేమైనా గొర్రెలమా, ఎద్దులమా? అజమాయిషీ వుంటే తప్ప సరిగ్గా, సవ్యంగా వుండమా? ఇదెంత అవమానకరం?! మనకంటూ ఓ బాధ్యతా, క్రమశిక్షణా వుండనక్కర్లేదా? చేయాల్సింది వంక పెట్టించుకోకుండా చేయనక్కర్లేదా? లక్ష్యమంటూ లేని నిర్లక్ష్యజీవులంటే ఎవరికి మాత్రం ఆసక్తి, గౌరవం వుంటాయి? ఇతర్లేమనుకుంటారనేదలా వుంచి వ్యక్తిగతంగా ఏం పురోగతి సాధించగల్గుతారు?!

ఇలాంటి సందర్భాల్లో నాకు మా లెక్చరర్ చంద్రశేఖర్‌గారి మాటలు గుర్తొస్తాయి. ఆయన ఫ్రెంచ్‌లీవులు, డచ్‌లీవుల సంగతలా వుంచి కనీసం సీ.యల్. కూడా పెట్టేవారు కాదు.

"సర్, మీరసలు ఎప్పుడూ సెలవు పెట్టినట్లుండరు, లీవ్స్ అన్నీ వేస్టయిపోవా?" అనడిగానోసారి.

"వేస్టయిపోవడమేంటి? అవసరం లేకుండా మానేయడమెందుకు? వారానికో ఆదివారం వుండనే వుంది. అదిగాక పండగలూ, బంద్‌లూ అంటూ బోల్డన్ని సెలవలు. నిజం మాట్లాడితే అవే ఎక్కువ. ఏ జబ్బో చేస్తే తప్ప లీవ్ పెట్టాల్సిన అవసరమేం వుంటుంది? సెలవలు, పర్మిషన్లు అనేవి అత్యవసరానికి వాడుకోడానికే తప్ప, కారణాలు సృష్టించుకుని దుర్వినియోగం చేసుకోడానిక్కాదు" అన్నారు.

ఆశ్చర్యపోవడం నా వంతయింది.

'సెలవు పెట్టాలంటే ఏ సాకు చెప్పాలా? ఆ కారణంతో భాసుణ్ణి (బాస్) నమ్మించగలమా, లేదా? సెలవివ్వని చండశాసనుణ్ణి ఇక్కణ్ణించి బదిలీ చేసేస్తే బాగుణ్ణు. దుష్టుడు, దుర్మార్గుడు... భార్యాపిల్లల్లేరా? కష్టంసుఖం అర్థంకావా?' అంటూ ఆఫీసర్లను నానా తిట్లూ తిట్టుకోవడమే విన్న నాకు అలాంటి మాటలు వినడం అదే మొదలు. ఇప్పుడీ ఆఫీసులో చేరాక ఆ భావజాలం వున్నవాళ్ళు చాలామందే తారసపడ్డారనుకోండి.

మొత్తానికి నాకు ఒకటే అనిపిస్తుంది. కాకి పిల్ల కాకికి ముద్దు అన్నట్లు మనకి మనం అద్భుతంగా, అపురూపంగా కనిపించే మాట నిజం. కానీ నిజానికి మనకంటే తక్కువ నిజాయితీవరులున్నట్లే మనముందు మిరుమిట్లుగొలిపే గొప్ప వ్యక్తులూ వుంటారు. కొందరిని చూసినపుడు ఎలా వుండకూడదో అర్థమౌతుంది. అలాగే ఉన్నతుల్ని చూసి ఎలా వుండాలో నేర్చుకోవాల్సిన అవసరం వుంది. వాళ్ళే మనకి ఆదర్శం. రోల్‌మోడల్స్ అంటే వాళ్ళే.

*

సీరియల్

గొల్లపూడి నారాయణరావు

ప్రతాపరెడ్డి జైత్రయాత్రకు బయల్దేరుతున్నానని అఖిలాండానికి చెబుతాడు. ఆమె నిర్ఘాంతపోతుంది. యాదవ రెడ్డి జైత్రయాత్రకు బయల్దేరుతున్నాడన్న విషయం తెలుసుకుని మండిపడతాడు పెద్దిరెడ్డి. ఎలాగైనా ఆపాలని చూస్తాడు పెద్దిరెడ్డి. మహాలక్ష్మమ్మ కొడుకు నిర్ణయాన్నే సమర్థిస్తుంది.

(29 వ భాగం)

"నిన్నుచెయ్యమంటున్నానా అయ్యా? ఈ సంవత్సరం పొలం పనులన్నీ కూలీలతో చేయించు'' అన్నాడు యాదవరెడ్డి.

''కూలిపెట్టి పనులు చేయించుకు తినడానికి దొరలమంటావా? పండిన కానినీ కూలీనాలికి సరిపోతయ్. అప్పుడెట్లా?"

"ఎట్లాగయినా గడిచిపోద్దిలేయ్యా. ఇప్పుడే దిగులుపడడం ఎందుకూ?"

"ఇదిగో అబ్బాయ్. నేను ఎన్ని చెప్పినా నీవేమీ అంకెకు రావడం లేదు. నువ్వు ఇట్లాగే తిరుగుతానంటే మాత్రం ఉన్నదికాస్తా అమ్ముకుని కూర్చుని తింటూంటాం"

యాదవరెడ్డి నవ్వి "అట్లాగే కానీ అయ్యా. నువ్వు ఎన్నిచెప్పినా నేను ఇంటివద్ద ఉండడం కుదరదు" అన్నాడు.

పెద్దిరెడ్డి తలూపి "సరేలేరా కొంపాగోడూ పోయిన తర్వాత వచ్చి బోరున ఏడుద్దూగానీ" అన్నాడు.

మహాలక్ష్మమ్మ మధ్యన కలిగించుకుంది. "ఎందుకయ్యా వాణ్ణి అట్లా తిడతావు? వాడిష్టం. పోయిరానీరాదూ? నాలుగు రోజుల్లోనే తిరిగి వస్తాడటగదా?" అంది.

"అదిగాదే ముదనష్టపు దానా;వాడితోపాటు నువ్వూ తాన అంటే తందాన అంటూ కూర్చున్నావు. సర్కార్‌మీద తిరగబడడం అంటే ఏమిటనుకున్నావు? మిలట్రీ తారసిల్లిందంటే ఎక్కడివాళ్లనక్కడ కాల్చిపారెయ్యరూ?" అన్నాడు పెద్దిరెడ్డి.

"చాల్లే ఏం మాటలవి? ఏళ్లు ముదిరినకొద్దీ మతిపోతున్నట్లుంది. మా నాయన్నెందుకు కాలుస్తారు? వాళ్ల చేతులిరగనా? వాళ్ల తలపండు పగలనా? వాళ్ల గోరీ కట్టనా?" అంటూ మహాలక్ష్మమ్మ శాపనార్థాలు ప్రారంభించింది.

''ఛీ ఛీ నువ్వు అడవి మనిషివి, చెప్పినా తెలీదు. మొన్న చూడరాదూ, మన ఊరిబయటనేగదా కాల్పులు జరిగింది. పఠాన్‌గాడు 'ధాంధా' అని కాల్చి పారేస్తుంటే ఎనిమిదిమంది పరిగెపిట్టలు రాలినట్లు రాలారు. ఏదో అదృష్టం ఉండబట్టి అందరూ తేలారు. పరమేశం కొడుకు కైలాసం అప్పటికప్పుడు తామని చచ్చిపోయాడు గదా" అన్నాడు పెద్దిరెడ్డి.



భర్తమాటల్లోని అంతరార్థం అప్పటికి గ్రహించింది మహాలక్ష్మమ్మ. కొడుకువైపు చూసి ''ఏమిరా యాదవయ్యా, మీ అయ్యమాట వినరాదటరా?" అందామె.

''వీల్లేదమ్మా, మొన్న రాజారెడ్డిగారు వచ్చినప్పుడు చెప్పి వెళ్లారు. దళంలోకి తప్పకుండా బయల్దేరి వస్తానని మాటిచ్చాను" అన్నాడు యాదవరెడ్డి.



పెద్దిరెడ్డి నిట్టూర్చాడు. "సరే ఆ రాజారెడ్డిగారి దగ్గరకే వెళ్ళి కనుక్కుందా" అన్నాడు.

"ఆయన్నేం కనుక్కుంటావు?" అన్నాడు యాదవరెడ్డి. తండ్రి వైపుకు ఓరగా చూశాడు.

"ఆయన మాంచి న్యాయస్తుడటగదూ? చేతికొచ్చిన కొడుకు ఉండి కూడా నేనన్ని అవస్థలు పడడం ఎందుకని అడిగొస్తాను. అదీగాక నా కొడుకును నాకుగాకుండా ఎందుకు చేస్తున్నాడో కూడా ఆయన్నే అడిగొస్తాను" అన్నాడు పెద్దిరెడ్డి.

యాదవరెడ్డి తండ్రివైపు తీక్షణంగా చూశాడు. "అయ్యా ఆ మాటకొస్తే నేన్నీకు కొడుకునూ కాదు, నువ్వు నా తండ్రీవీ కావు" అన్నాడు.

"నేను నీ తండ్రిని కాదట్రా?" గద్దించి అడిగాడు పెద్దిరెడ్డి.

యాదవరెడ్డి అడుగు ముందుకేసి ఆగిపోయాడు.

"అంతేనయ్యా. ఈ ఉద్యమం సమాప్తి అయిపోయేదాకా నేను నీకేమీ కాను. ఇకవస్తా" అన్నాడు. అతడావేశంతో ఇంట్లోనుండి వెళ్లిపోయాడు.

పెద్దిరెడ్డి, మహాలక్ష్మమ్మ ఇద్దరూ వెళ్లిపోతున్న కొడుకువైపుకు కంగారుగా చూశారు.

"కొడుకా యాదవయ్యా,

అప్పుడే వెళ్లిపోతున్నావురా" అంది మహాలక్ష్మమ్మ.

"యాదవా, ఒరే, ఒక్కమాట వినిపో" అన్నాడు పెద్దిరెడ్డి. యాదవరెడ్డి మాత్రం ఎవరిమాటా వినిపించుకోకుండానే వెళ్లిపోయాడు.

❋ ❋ ❋

''ఇవన్నీ ఒట్టి వదంతులేరా. సామాన్యంగా మన గ్రామానికి రజాకార్లు రారు" అన్నాడు కృష్ణారెడ్డి. అతడు ఊరి వెలుపల చింతల తోపులో ఓ చెట్టెక్కి చివరి కొమ్మల్లో కూర్చున్నాడు. అతడికి పక్క కొమ్మపై మల్లారెడ్డి ఉన్నాడు.

"ఆ మాట తీసెయ్. ఎందుకురారూ? మన తెలుగుగడ్డ గ్రామమంటేనే రజాకార్లు, మిలట్రీ భగ్గుమని మండిపోతున్నారట. పఠాన్ను చంపినదానికి ప్రతీకారం చెయ్యాలని చూస్తున్నారని విన్నాను" అన్నాడు మల్లారెడ్డి.

"మన గ్రామం అంటేనే రజాకార్లు అందరూ అదురుకుంటున్నారట గదూ?' అన్నాడు కృష్ణారెడ్డి.

మల్లారెడ్డి నవ్వాడు. "మన దెబ్బ ఒకసారి రుచిచూసి పారిపోయారు కాబట్టి వాళ్ళకు అంతమాత్రం భయముంటుందిలే. కాని అంతమాత్రంతో మిలట్రీ రాదనుకోవడం పొరబాటు" అన్నాడు.

"మన గ్రామం రావాలంటే మిలట్రీకి కూడా దమ్ములుచాలడం లేదట. రూబేను టౌనుకెళ్ళి నిన్ననే గదా వచ్చింది? వాడే ఈ సంగతులన్నీ చెప్పాడు"

"రూబేను టౌనుకెళ్ళి వచ్చాడా? అయితే కొంపమునిగిందన్నమాటే. వాడు మన ఆచూకీలన్నీ రజాకార్లకు చెప్పడానికే వెళ్లి ఉంటాడు"

''లేదు మల్లా, రూబేను చాలా మంచివాడు. అతడు మన దళంలో చేరాలని చాలా ఉబలాటంగా మాట్లాడుతుంటాడు"

"పైకి అట్లాగే మాట్లాడుతుంటాడు కానీ వాడు పచ్చి రజాకారు. వాడిపై ఎప్పుడూ ఒక కన్ను వేసి ఉంచమని ప్రతాప్, యాదవ ఇద్దరూ ప్రత్యేకంగా చెప్పి వెళ్లారు కూడా"

"అట్లాగా? ఆ సంగతి నాకు తెలియదే"

"సరే పోనీలే. ఇకనుండయినా వాణ్ణి జాగ్రత్తగా కనిపెట్టి ఉండు. కానీ ఇప్పుడేమిటి ఉపాయం? వీడు టౌనుకెళ్లింది మన ఆచూకీ ఇవ్వడానికే అయ్యుంటుంది. మన దళం గ్రామంలో లేదని వీడు రజాకార్లకు చెప్పే ఉంటాడు"

"అయితే ఇప్పుడు మనమేం చేద్దాం?"

''చేసేదేమీ లేదు. ఆత్మరక్షణ చేసుకోవడమే"

"అంటే"

"ఎవరిదోవ వారిది అని"

''అదేం బాగుంటుంది? ఇన్ని రోజులనుండి మనం రొమ్ములిరుచుకుని తిరిగాం, రజాకార్లు, మిలటరీ వాళ్లు అంటే లెక్కలేని విధంగా మాట్లాడాం. తీరా రజాకార్లు, మిల్లట్రీ వస్తుందనేసరికి తప్పుకునిపోతే గ్రామం వాళ్లందరూ మనల్ని దుయ్యబట్టరూ?"

"బలం సరిగా లేనప్పుడు మన ఇద్దరం ఏం చేయగలమంటావు? అంతక్కాకపోతే మిలట్రీ వస్తాందడం చూసి ముందుగానే ప్రజలందరికీ హెచ్చరికలు చేయడం మనం ఇంకో పక్కకు తప్పుకోవడం మంచిది"

"అంతేనంటావా?"

"ఇప్పుడంతకన్నా గత్యంతరమేమీ లేదు" అన్నాడు మల్లారెడ్డి.

తర్వాత రెండు నిమిషాలు నిశ్శబ్దంగా గడిచాయి. మల్లారెడ్డి పెనుకేక పెట్టాడు. "ఒరేయ్ కృష్ణా, మిలట్రీ వస్తోందిరా" అన్నాడు.

కృష్ణారెడ్డి ఆదుర్దాగా చూశాడు. దూరంగా మెరకలపైన ఎర్రని దుమ్ము లేవడం కనిపించింది. దుమ్ములో మసకమసకగా లారీలు కనిపిస్తున్నాయి. "ఏరా మల్లా? ఇప్పుడేం చేద్దాం?" అనడిగాడు.

"చెట్టు దిగుదాం. ముందుగా నాలుగు బజార్లు తిరిగి మిలట్రీ వస్తోందని కేకలు వేసి చెబుదాం" అన్నాడు మల్లారెడ్డి.

"మన ఊళ్ళోకి వెళ్లేదాకా లారీలు రాకుండా ఉంటాయా?" అన్నాడు కృష్ణారెడ్డి.

"లారీలు అప్పుడే రావులే. మధ్యన నల్లవాగు లేదూ? ఆ వాగు ఇసుకలో కదలి వచ్చేసరికి చాలాసేపవుద్ది" అన్నాడు మల్లారెడ్డి.

తర్వాత ఇద్దరూ ఆదరాబాదరా చెట్టుదిగి ఊళ్లోకి పరుగెత్తుకుని వచ్చారు. వీధి వీధికి తిరిగిమిలట్రీ వస్తోందని కేకలు వేసి చెప్పారు.

మిలట్రీ వస్తుందనే వార్త ఊరంతటా ఒక్కసారిగా గుప్పుమంది. ప్రజలంతా ఎక్కడి సామానులనక్కడే వదిలేసి ఊరివెలుపలకు పరుగులు తీస్తున్నారు. కేకలు, పెడబొబ్బలు, శోకాలు అమితంగా వినిపిస్తున్నాయి. ఆ అలజడికి సుబ్రహ్మణ్యశాస్త్రి హృదయం పగిలిపోయింది. ఎదురుగా ఉన్న ట్రంకు పెట్టెపై బోర్లాపడి, 'కృష్ణా కృష్ణా' అంటూ మొరలు పెడుతున్నాడు.

సోమిదేవమ్మ, సందునుండి పరిగెత్తుకుని వచ్చింది.

"ఏమండీ, అటక దిగిరండీ, అందరూ పారిపోతున్నారు. మనమూ పారిపోదాం" అంది.

శాస్త్రి తలెత్తి భార్యవైపుకు దీనంగా చూశాడు. "ఒసే అరవకే, నీ అరుపులు వింటే వాళ్లు ముందుగా మనింటికే వస్తారూ?" అన్నాడు.

"రజాకార్లు వస్తున్నారటండీ. మనం ఒక్కళ్లమే కొంపలో ఉంటే గొంతులు నులిమేసిపోతారు. త్వరగా దిగిరండీ" అంది ఆదుర్దాగా.

"మనమూ పారిపోవలసిందేనంటావా?"

"అప్పుడే ఊరివారంతా పొలాలు పట్టారండీ. త్వరగా దిగి వద్దురూ"

"ఈ ట్రంకు నెత్తిన పెట్టుకుని ఎట్లా



ఉరకమంటావు? అసలు నిజమెంతవరకయింది కాస్త బయటికి వెళ్ళి కనుక్కుని రద్దూ"

"అబ్బబ్బా మీతో ఎట్లాగండీ చావడం? సంగంవాళ్లే కేకలు వేసి అందర్నీ పారిపొమ్మని చెబుతున్నారు"

"సంగంవాళ్లే పారిపొమ్మని చెప్పారూ? సరే ఇక మనమూ పారిపోవలసిందే"

"త్వరగా దిగిరండి. ఇంకా పిల్లలెటు వెళ్ళారో వెతుక్కుని రావాలి" అందామె.

శాస్త్రికి దిగడం తప్పనిసరి అయింది. బలవంతంగా ట్రంకుపెట్టె నెత్తిన పెట్టుకున్నాడు. నిచ్చెన మెట్లపై కాలుపెట్టాడు. అంతలోనే వారి పిల్లలిద్దరూ ఏడుస్తూ పరిగెత్తుకుని వచ్చారు. సోమిదేవమ్మ వారిద్దరినీ చెరొక చంకన వేసుకుంది. భర్త వైపుకు చూస్తూ "త్వరగా దిగిరండి. సందుదోవన వెళ్ళిపోదాం" అంది. అప్పుడే లారీల మోత మహా భయంకరంగా వినిపించింది. ఆమె గుండెలు గుబగుబలాడినయ్. పిల్లలిద్దర్నీ తనకేసి గట్టిగా అదుముకుంది.

కానీ ఆ మోతకు శాస్త్రి చెవులు దద్దరిల్లినాయి. పాదాలు వణికినాయి. దేహం సోలిపోతోంది. చేతులు పట్టు తప్పుతున్నాయి. నాలుక పిడచకట్టుకుని పోతోంది.

''అమ్మా లజాకార్లు మనింతికి వస్తున్నారు" అన్నాడు సోమిదేవమ్మ చంకలో ఉన్న పెద్దపిల్లవాడు. ఆవిడ వీధి మొత్తంకేసి చూసింది. ఇద్దరు రజాకార్లు భయంకర ఆకారాలతో తమ ఇంటిలోపలికి రావడం కనిపించింది. వెంటనే ఆమె గుండెలు బాదుకుంది. "రజాకార్లు లోపలికి వస్తున్నారండీ" అని కేక వేసింది.

ఆమె కేకలు వినబడడమే ఆలస్యంగా నిచ్చెన మెట్లమీదనుండి శాస్త్రి విరుచుకుని కిందపడ్డాడు. అతడి నెత్తిపైనున్న ట్రంకుపెట్టె అతడితోపాటు నేలకు గుద్దుకుని మూత విడిపోయింది. పెట్టెనిండా ఉన్న వెండి రూపాయలు ఇంటినిండా చెల్లాచెదురుగా పడిపోయినయ్.

(ఇంకా వుంది)

క్యాంపస్ ఛాట్

కె.ఊర్మిల

"నాకు ఎంబిబిఎస్‌లో సీటొస్తే... ఈ బస్సులోనే నేను కాలేజీకి వెళతాను. ఇల్లు బస్టాండుకు దగ్గరే. సో... బస్సు వచ్చే సమయానికి రెండు నిముషాలు ముందుగా బయల్దేరితే సరిపోతుంది" బాల్కనీలోంచి మూడోనెంబరు బస్సును చూస్తూ అనుకుందా అమ్మాయి.

కొన్ని సంవత్సరాల తర్వాత...

ఓ కార్పొరేట్ హాస్పిటల్... తెల్లనికోటు వేసుకుని హడావిడిగా తిరుగుతోందో లేడీ డాక్టర్. చాలా బిజీ షెడ్యూల్... అంత బిజీగా ఉన్నా ఎదురుపడుతున్న పేషెంట్లను చూసి చిరునవ్వు నవ్వుతోంది. ఆత్మీయంగా పలకరిస్తోంది. అది సరేగానీ, ఇంతకీ ఆ అమ్మాయెవరు? ఈ డాక్టరెవరూ? వీరిద్దరికీ లింకేంటి? అనుకుంటున్నారా. ఈ ఇద్దరూ ఒకరే! అంటే ఆ అమ్మాయికి ఎంబిబిఎస్‌లో సీటొచ్చేసిందా? డాక్టరైపోయిందా? ఇవేనా మీ ప్రశ్నలు: డాక్టరవ్వడమేంటి? ఇంకా ఎంట్రన్స్ టెస్టే రాయలేదు మరి. ఆశ్చర్యపోకండి... ఎంట్రన్స్ టెస్టు రాసేముందు వరకూ ఆ అమ్మాయి అంటే గీత ఊహలిలాగే సాగాయట.

"ఈ సమయానికల్లా రెడీ అయితే సరిపోతుంది. ఈ బస్సును కాచ్ చేస్తే కరెక్టు టైముకు కాలేజీకెళ్లొచ్చు. త్వరగా వెళ్లి టైం వేస్ట్ చేసుకోవడమెందుకు... అనుకునేదాన్ని. ఎంబిబిఎస్‌లో సీటొచ్చినట్లు, కోర్సు పూర్తయినట్లు, నేనో పెద్ద డాక్టరైపోయినట్లు, పేషెంట్లను చూస్తున్నట్లు ఏవేవో ఊహలు... చాలా కలలు కనేదాన్ని. ఎందుకంటే... ఎంట్రన్స్ రాసేవరకూ తెలీదుగా ఎలాంటి ర్యాంకొస్తుందోనని. మరి రాసిన తర్వాత... ఎంత ప్రిపేరయినా ఇలా రాశానేంటో... ప్చ్.. మంచి ర్యాంకొస్తుందో రాదో... ఒకవేళ నా స్నేహితులకు సీటొచ్చి నాకు రాకపోతే... అమ్మో ఆ ఊహే భయం తెప్పిస్తోంది. అలా ఊహించడం నావల్ల కాదు. అసలు కౌన్సిలింగ్‌లో నా నెంబరొస్తుందా. కొంపదీసి నా నెంబరు వరకూ వచ్చి ఆగిపోతే... కౌన్సిలింగ్‌కు పిలిచేవరకూ ఇదే టెన్షన్...

ఆరోజే కౌన్సిలింగ్... కొందరి కళ్లలో మెరుపు... ఇంకొందరిలో ఉద్వేగం... మరికొందరి కళ్లలో చెప్పలేనంత నిరాశ... ఇదీ అక్కడి వాతావరణం. నా ముందునుంచే కొందరు దిగులుగా వెళుతున్నారు. ఒకవేళ నాకు సీటు రాకపోతే నేనూ అలాగే వెళ్తుంటానేమో... సాలోచనగా అనుకున్నాను. మరికొందరు సంతోషంతో కేరింతలు కొడుతున్నారు. బహుశా సీటొస్తే ఇలాగే ఆనందపడతానేమో... అనుకుంటూ నా వంతె ప్పుడొస్తుందా అని ఎదురు చూస్తూ కూర్చున్నాను. ఇంతలో...

"గీతా... నాకు ఎంబిబిఎస్‌లో సీటొచ్చింది. పద మంచి ట్రీట్ ఇస్తాను" అన్నాడు నా ఫ్రెండ్ గిరిధర్. అతనికి సీటొచ్చినందుకు ఆనందపడాలో, నా కౌన్సిలింగ్ ఇంకా పూర్తికానందుకు బాధపడాలో అర్థం కాలేదు. నేను అతని వంకే చూస్తుండి పోయాను. "ఓహ్... నీ కౌన్సిలింగ్ ఇంకా కాలేదుకదూ... బెటర్‌లక్ బేబీ... వీలైతే మళ్లీ కలుద్దాం" అంటూ పరుగులాంటి నడకతో అక్కడ్నుంచి కదిలాడు. "వీడికీ సీటొచ్చేసింది. ప్చ్... నా పరిస్థితేమౌతుందో ఏమో... ఎంబిబిఎస్‌లో సీటు రాకపోతే పోనీలే.. కనీసం బిడిఎస్‌లో వస్తే చాలు..." అనుకుంటూ వేచిచూస్తున్నా... చివరికి నా నెంబరొచ్చింది. ఆ సమయంలో నాకేమీ వినిపించట్లేదు. నా మనసు బ్లాంక్‌గా అయిపోయింది. ఎంత ప్రయత్నించినా ఏమీ ఆలోచించలేకపోతున్నా. మెల్లగా నడుచుకుంటూ డోర్ దగ్గరికెళ్లా. ఊపిరి బిగబట్టి రూంలోకి ఎంటరయ్యా... అక్కడితో సీన్ కట్ చేస్తే... కొన్ని నెలల తర్వాత...

"హాయ్... ఎలా ఉన్నాయ్ మీ చెట్లూ, గడ్డీ..." అంటూ సరదాగా ప్రశ్నించాడు గిరిధర్. అతనలా ప్రశ్నించడానికి కారణమేంటో ఊహించారా? నాకు అగ్రికల్చర్‌లో సీటు రావడం. హు... మెడిసిన్‌లో సీటురాలేదని నేనేడుస్తుంటే... మధ్యలో వీడొకడూ, అనుకుంటూ "ఆ... మీ మనుషులెలా ఉన్నారేంటి... సరైన ఇంజెక్షన్లిస్తున్నావా లేదా?" అని ప్రశ్నించా. అగ్రికల్చర్ కాలేజీకి వెళ్తున్నానన్న మాటే గానీ... నా మనసు మెడికల్ కాలేజీచుట్టూ తిరుగుతోంది. తెల్లటికోటు భుజానేసుకుని బైక్‌మీద రయ్‌మంటూ దూసుకెళుతున్నవాళ్లను... కనుమరుగయ్యేంతవరకూ చూసేదాన్ని. గుంపులుగా వెళుతున్న మెడికోలు కనిపిస్తే కళ్లార్పకుండా వారినే చూసేదాన్ని. నాకూ మెడిసిన్‌లో సీటొచ్చి ఉంటే... నేనూ ఇలా వెళ్లేదాన్నిగా... ఆ ఊహతో నా మనసు బాధతో



బాధే కానీ...

నిండిపోయేది. కళ్లల్లో నీళ్లు గిర్రున తిరిగేవి. పోనీ... ఇంకోసారి లాంగ్‌టర్మ్ కోచింగ్ తీసుకుని ప్రిపేరైతే, కానీ ఒక సంవత్సరం వృథా అవుతుంది కదా... ఈ ఆలోచనలనుండి తప్పించుకోవడం నా వల్ల కాలేదు. ఫలితం. ఫస్టియర్‌లో కొన్ని సబ్జెక్టులే రాయగలిగాను. వేసవి సెలవులిచ్చారు. ఇంటికెళ్లాను. నా మొహాన్ని మా వాళ్లకు చూపించలేకపోయా. ఇక లాభం లేదు. మెడిసిన్ విషయం మర్చిపోవాలని నిర్ణయించుకున్నా. మిగిలిన సబ్జెక్టులు ప్రిపేరవ్వడం మొదలుపెట్టా. కొన్ని సందర్భాల్లో నా మనసును కంట్రోల్ చేసుకోవడం చాలా కష్టమయ్యేది. అయినా ప్రయత్నించాను. అగ్రికల్చర్‌పై మనసును కేంద్రీకరించా. ఇదంతా గడిచిపోయి సంవత్సరం దాటుతోంది. ఇప్పటికీ మెడిసిన్ స్టూడెంట్లను చూస్తే ఏదో తెలియని బాధతో హృదయం మెలితిరుగుతుంది. గడిచిన సంఘటనల గురించి ఆలోచిస్తూ భవిష్యత్తును పాడు చేసుకోలేను కదా అని సాలోచనగా చెబుతోంది గీత.

*

సినిమా కబుర్లు

చందు

మనుగడ కోసం విలన్‌గా మారాల్సి వచ్చింది

సీనియర్ నటుడు రంగనాథ్ చెప్తోన్న కబుర్లు...



ఏరియా బిజినెస్ ఇండస్ట్రీలో తెచ్చిన మార్పు వల్ల మనుగడ కోసం 1980వ దశకంలో నేను విలన్‌గా మారవలసి వచ్చింది. ఆ మార్పుని మానసికంగా అంగీకరించడం కష్టసాధ్యం. నిజం చెప్పాలంటే ఈ రోజుకీ ఆ అసంతృప్తి నాకుంది. అలా విలన్ పాత్రలు కొన్నేళ్ళు వేశాను. ఇంతలో ఆరోగ్యపరంగా థైరాయిడ్ ప్రాబ్లమ్ నాకెదురైంది. శరీరం బాగా పెరిగిపోయింది. దీంతో యాక్షన్ పార్ట్ లేని క్యారెక్టర్స్ ధరించడం ప్రారంభించి చేస్తున్నాను. అదృష్టం ఏమిటంటే హీరోగా, విలన్‌గా, క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా నేను ప్రజల మన్ననలందుకున్నాను.

చూశారా ఆ మహాశక్తి నా కోరికను ఎలా తీర్చిందో!

1995లో నా భార్య ప్రమాదానికి గురై మంచాన పడింది. కాళ్ళు చచ్చుపడిపోయాయి. వైద్య శాస్త్రానికి సాధ్యం కాకపోయినా భగవంతుని దయవల్ల ఆమెకు కాళ్ళు పనిచేయొచ్చు, అది దీర్ఘకాల వ్యవహారం, ఆలోగా మీ ఆవిడ మానసికంగా ఒత్తిడికి గురికాకుండా చూసుకోవడం మీ బాధ్యత' అని డాక్టర్ సలహా ఇచ్చారు. ఆమెనొదిలి నేను షూటింగులకు పోతుంటే ఆ పరిస్థితి ఆమెకు తప్పకుండ వస్తుందని సంవత్సరం పాటు సినిమాలన్నీ వదులుకుని ఆమెతోనే ఉండిపోయాను. మా ఆవిడకు దైవభక్తి అధికం. దైవ పూజలతోపాటు కొన్నాళ్ళు నన్ను శివునిగా ఊహించుకుంటూ పాద పూజ చేసేది. 'నువ్విలా శివ పూజ చేస్తున్నావు. నేను కూడా నీ పాద పూజ ద్వారా ఆ మహాశక్తిని ఆరాధిస్తున్నాను' అని శ్రీమతితో అన్నాను. చూశారా ఆ మహాశక్తి నా కోరికను ఎలా తీర్చిందో!

వెండితెర మనుగడనిస్తే... బుల్లితెర నట జీవితానికి అర్థాన్నిచ్చింది

1997లో మద్రాసు నుండి హైదరాబాద్‌కు షిఫ్ట్ అయ్యాను. తొలి రోజుల్లో టీవీ నుండి వచ్చే ఆఫర్స్ తిరస్కరించేవాడిని. కారణం... సినిమా నటుల్ని, టీవీలో నటిస్తే తెలుగు చలన చిత్రరంగం కానీ, అటు ఆంధ్రప్రేక్షకులు గానీ 'వీడి పని అయిపోయింది రోయ్!' అనుకునేవారు. ఓనాడు రచయిత దివాకర్‌బాబు గారు 'ఏమిటండీ మీరు టీవీలో నటించనంటున్నారట. చారిత్రాత్మకాలు, పౌరాణికాల్లో పాత్రలకి మీలాంటి పర్సనాలిటీ ఉన్న నటులు అవసరం కదా' అని అన్నారు. ఆ సలహా నన్నాలోచింపజేసింది. సరిగ్గా ఆ సమయంలోనే బాపుగారి దర్శకత్వంలో ఈ టీవీ వారు తీస్తున్న 'భాగవతం' సీరియల్లో కంసుడు పాత్రకై పిలుపొచ్చింది. వెంటనే ఒప్పుకున్నాను. అది షూటింగ్ జరుగుతుండగా దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు గారు 'శాంతి నివాసం'లో ముఖ్య పాత్రను ఆఫర్ చేశారు. అదీ చేశాను. నేనింతవరకూ చేసిన అన్ని సాంఘిక పాత్రలలోకి తలమానికంగా 'శాంతి నివాసం'లో డ్యూయల్ రోల్ నిలబడి నాకు తృప్తినిస్తే, కంసుడి పాత్ర పౌరాణికాలలో విశిష్టమైందిగా మిగిలింది. అంతవరకూ సినిమాలలో సంపూర్ణ తృప్తినిచ్చే పాత్రలు రాక ఉద్యోగం అనవసరంగా వదిలిపెట్టానా? అని బాధపడుతూ ఉండేవాడిని. కానీ ఈ పాత్రలు చేశాక నేను ఈ ఫీల్డ్‌కి రాకపోయి ఉంటే తప్పు అయ్యేది కదా! అనుకుంటున్నాను. ఆ తర్వాత కొన్ని చేశాను. ఇప్పుడు చేస్తున్నాను కూడా. వెండితెర నాకు మనుగడ నిచ్చింది. బుల్లితెర నా నట జీవితానికి అర్థాన్నిచ్చింది. ఇక్కడ మీరో విశేషం గమనించారా? వెండితెరకు, బుల్లి తెరకు నా ప్రథమ దర్శకుడు బాపు గారే. నాకు ప్రథమ నంది అవార్డు ఉత్తమ నటునిగా 'రుద్రపీఠం' సీరియల్‌కి వచ్చింది. బాపుగారు రెండు విషయాలకు ఎలా ప్రాతినిధ్యం వహించారో అలాగే వి. ఆర్.కె. రావుగారు కూడా. రుద్రపీఠం నిర్మాత వారు. నాకు మొట్టమొదటి నంది అవార్డుకు నిర్మాతగా కారకులైన రావుగారే దర్శకునిగా ప్రథమ అవకాశమిచ్చారు.

దర్శకత్వం నా చిరకాల వాంఛ

దర్శకత్వం అన్నది నా చిరకాల వాంఛ. దర్శకుడి ననిపించుకోవాలని కాదు. మంచి చిత్రాలు నిర్మించాలని. చిన్నప్పటి నుండి సైనికుల్ని హీరోలుగా చూసే వాడిని. అలాగే క్రీడా రంగంలో విజేతలను హీరోలుగా చూసేవాడిని. పది మందినీ పచ్చడి చేసే మాస్ హీరో కన్నా జీవితంతో పోరాడి గెలిచే వాడిని హీరోగా చూసే వాడిని. ఉప్పు సత్యాగ్రహంలో ఉన్న హీరోయిజం ఏ యుద్ధంలో కూడా నాక్కనబడదు. అందుకే యాక్షన్ క్యారెక్టర్స్ మీద నాకు మక్కువ తక్కువ. బహుశా అది నాకు మైనస్సేమోగాని మిస్సయినట్టు నేను భావించను.

(ఇంకా ఉంది)

నేనింతవరకూ చేసిన అన్ని సాంఘిక పాత్రలలోకి తలమానికంగా 'శాంతి నివాసం' సీరియల్లో డ్యూయల్ రోల్ నిలబడి నాకు తృప్తినిస్తే, భాగవతం సీరియల్లో కంసుడి పాత్ర పౌరాణికాలలో విశిష్టమైందిగా మిగిలింది.



వావ్...!ఎవరీ 'అద్భుత' గాయకుడు!

ఎస్.రామకృష్ణ, 2వ తరగతి,
రవీంద్ర హైస్కూల్, వినుకొండ, గుంటూరు.



ర్రు...ర్రు...ల్ల...ల్లా...హొ్వా...హొ్వా!



పి.సాయికుమార్,
4వ తరగతి,
భారతి ఎలిమెంటరీ
స్కూలు, పెద్దాపురం.

మీరూ ఈ నేస్తాల్లా చక్కటి బొమ్మలేస్తారా? మరైతే ఆలస్యమెందుకు? ఎంచక్కా పోస్ట్ కార్డుమీద బొమ్మ వేసి రంగులు అద్ది మాకు పంపండే. ప్రచురిస్తాం. మా చిరునామా: **చిన్నారి చిత్రకారులు**, ప్రజాశక్తి, ప్లేట్ నెం.1, అశోక్ నగర్, హైదరాబాద్.

అందుకే నేను
పీటీ ఉషనయ్యా

జి.అశోక్‌కుమార్‌గౌడ్, 5వ తరగతి,
అజ్జకొల్లు, మహబూబ్‌నగర్.

పొద్దున్నే వ్యాయామం చేస్తుంటే భయంకరమైన మ్యూజిక్‌తో
చంపుతున్నార్రా బాబూ...

ఎన్.సాయిచరణ్,
4వ తరగతి,
జ్ఞానోదయ స్కూల్,
మదనపల్లి.

బ్రష్షు వున్న దారం ఏది?



ఐదు కోలాలు ఎక్కడ దాగాయి...

చిన్నారులూ...పైన రెండు యూకలిప్టస్ చెట్లు వున్నాయి కదా. అందులో ఐదు కోలాలు దాక్కున్నాయి. వాటిని మీరు చిటికెలో కనిపెట్టెయ్యాలి.

జవాబులు

బ్రష్షు వున్న దారం ఏది?

'సి'

చిన్నారి వాహనం ఏదబ్బా!

గుర్రం

జట్టులో ఇమడనిదెవరో!

1. చేప 2. తాబేలు 3. కుక్కపిల్ల

చిన్నారి వాహనం ఏదబ్బా!



జట్టులో ఇమడనిదెవరో



హేయ్... పైన మూడు వరుసల్లో కొన్ని ప్రాణులున్నాయికదా. అయితే ఒక్కో వరుసలో ఒక్కో రకం ప్రాణులు వున్నాయి. మరో సంగతేంటంటే... ఆ జట్టులో ఇమడని ప్రాణి మరోటి వుంది. అదేంటో మీరే గుర్తించాలి. మరి ఆలస్యమెందుకో...

అట్టమీది కథ

ఎం కోటేశ్వరరావు

బలిపీఠంపై లెబనాన్



అక్కడ అందరి వదనాల్లో విషాదం గూడు కట్టుకొంది. అదే సమయంలో ఎప్పుడేం జరుగుతుందో అని భయం, భయంగా ఉన్నారు. జరిగిన ఘోరాన్ని తలచుకొని పిడికిళ్లు బిగిస్తున్నారు. అక్కడి దృశ్యంతో గుండెలవిసిపోతున్నా చిక్కబట్టుకొని ఉన్నారు. ఇంతలో రెడ్‌క్రాస్ సిబ్బంది వరుసగా పేర్లు చదవటం ప్రారంభించారు. మెహదీ హషీమ్(7), హుస్సేన్ అల్ మహమ్మద్(12), అబ్బాస్ అల్ షహలబ్(1) ఇలా మొత్తం 34 మంది జాబితాను తయారు చేశారు. ఇంతకీ వారెవరు? అన్నెం పున్నెం ఎరుగని చిన్నారులు. ఒకవైపు బాంబులు పడుతున్నా వీలుదొరికితే తెల్లవారితే ఆడుకుందామని కలలు కంటూ నిదురపోతున్న పిల్లలు, మహిళలు, వృద్ధులు రక్షణ పొందుతున్న ఒక భవనంపై పడిన బాంబులు వారి కలలను కల్లలుగా మార్చాయి. చివరికి ప్రాణాలనే తీశాయి. వెలుగు చూడకుండానే వారి జీవితాలు ఆరిపోయాయి.

ఈ దారుణానికి పాల్పడింది అమెరికా తొత్తుగా పని చేస్తున్న ఇజ్రాయిల్ సైనికమూకలు. దక్షిణ లెబనాన్‌లోని క్వనా అనే గ్రామంలో జూలై 30తేదీ రాత్రి దాదాపు 60 మంది ఇజ్రాయిల్ బాంబర్లనుండి రక్షణ పొందేందుకు నాలుగంతస్తుల భవనం సెల్లార్‌లో చేరారు. ఒంటి గంట సమయంలో బాంబురూపంలో వచ్చిన మృత్యువు ఆభవనాన్ని నిమిషాల్లో కూల్చివేసింది. మొత్తం 54 మంది మరణించారు. గతనెల 12 నుండి ఇలాంటి దుర్మార్గపు దాడులతో లెబనాన్ దక్షిణ ప్రాంతం వణికిపోతోంది. పదిలక్షల మంది జనాభాలో ఏడులక్షల మంది వరకు కొంపాగోడు వదలి రక్షణ పొందేందుకు వేరే ప్రాంతాలకు, సమీప దేశాలకు వెళ్లిపోయారు. కిందనుండి క్షిపణులు, పైనుండి బాంబులు పడుతుంటే వెళ్లటానికి వీలులేని వారు, వెళ్లినా అక్కడ మాత్రం రక్షణ ఉంటుందా అని చావుకు తెగించి ఉండిపోయిన వారు ఇజ్రాయిల్ దాడులకు బలవుతున్నారు. ఎంతమంది మరణించారనేది స్పష్టంగా తెలియదు,అయితే పశ్చిమదేశాల ఆధీనంలోని వార్తా సంస్థలు చెబుతున్న లెక్కల ప్రకారం 500 వరకు ఉండగా వాస్తవానికి దానికి రెట్టింపు మరణించి ఉంటారని భావిస్తున్నారు. వారిలో పిల్లలు, మహిళలు గణనీయంగా ఉన్నారు. దాడులు అందునా అమెరికా నాయకత్వంలోని దాడుల సందర్భంగా ముందుగా బలయ్యేది వాస్తవం కనుక మీడియా వార్తలను విశ్వసించలేము. తాజా సమాచారం ప్రకారం లెబనాన్‌లోకి ఇజ్రాయిల్ దళాలు ప్రవేశించాయి. ఏడుకిలోమీటర్ల మేరకు ఉన్న ప్రాంతాన్ని ఆక్రమించుకోవాలని ఇజ్రాయిల్ యుద్ధ క్యాబినెట్ నిర్ణయించింది. ఇక ముందు ఆప్రాంతాన్ని జనావాసానికి వీలు లేని విధంగా చేయాలని ప్రయత్నిస్తున్నట్లు అమెరికాలోని మానవహక్కుల పర్యవేక్షణ సంస్థ ప్రతినిధి పేర్కొన్నారు. ఇజ్రాయిల్ దళాలను తమ భూభాగం నుండి వెనక్కు కొట్టేందుకు బుధవారం నాడు లెబనాన్‌లోని హిజ్బుల్లా గెరిల్లాలు ప్రతిదాడులు ప్రారంభించారు.

ఇంతవరకు లెబనాన్‌లో 250 కోట్ల డాలర్ల విలువగల ఆస్తులు ధ్వంసమయ్యాయి. ఇంతకూ ఇన్ని వందల మంది ప్రాణాలర్పించటానికి, ఆస్తులు కోల్పోవటానికి వారు చేసిన తప్పిదం ఏమిటి? ఈసందర్భంగా ఒక చిన్న కథను గుర్తు చేసుకుందాం.

అనగా అనగా ఒక తోడేలు ఒకరోజు మేక పిల్లను తినదలచుకున్నది. ఒక వాగు వద్దకు వచ్చింది. తోడేలు వాగు ఎగువున ఉంది. దానికి దిగువున ఒక మేకపిల్ల నీళ్లు తాగుతోంది. ఒక్క దూకులో వచ్చిన తోడేలు " ఏయ్ మేకపిల్లా నేను నీళ్లు తాగుతుంటే ఎందుకు మురికి చేస్తున్నావు" అంది. " అదేమిటి నేను దిగువన కదా తాగుతోంది, ఒక వేళ మురికి అయితే నీళ్లు కిందికిపోతాయి గాని పైన ఉన్న నీదగ్గరకు ఎలా వస్తాయి" అని ప్రశ్నించింది. " ఇప్పుడు నీవు కాకపోతే ఇంతకు ముందు నీ తల్లి మురికి చేసింది " అంటూ తోడేలు మేకపిల్ల మెడ కరుచుపోయింది. సరిగ్గా ఇదే విధంగా ఇజ్రాయిల్ ఇప్పుడు లెబనాన్ మేకపిల్లలను తోడేలు మాదిరే మింగివేస్తోంది. దానికి పెద్ద తోడేలు అమెరికా అండగా ఉంది. అదే మార్పు.

ఇజ్రాయిల్ ఆక్రమణలోని పాలస్తీనా

భూభాగం గాజాలో ఇజ్రాయిల్ సైనికులు నిత్యం అరబ్బులను రెచ్చగొట్టి గిల్లికజ్జాలు పెట్టుకోవటం, ఎదిరిస్తే ఆపేరుతో దాడులు జరపటం నిత్యకృత్యం. దానికి ప్రతిగా పలు సంస్థలకు చెందిన పాలస్తీనా విముక్తి యోధులు కూడా ప్రతిదాడులకు పూనుకోవటం సాధారణం. అలాంటి ఉదంతంలో గతనెల మొదటి వారంలో ఒక ఇజ్రాయిలీ సైనికుడిని పాలస్తీనియన్లు పట్టుకున్నారు. అతడిని విడిచిపెట్టేంతవరకు తాము దాడులు జరపుతామని ప్రకటించి గాజా ప్రాంతంపై యుద్ధం ప్రకటించిన ఇజ్రాయిల్ గత నెలరోజులుగా దాడులు చేస్తూనే ఉంది. యాభైమంది సాధారణ పౌరుల ప్రాణాలు తీసింది. గాజాపై జరుపుతున్న దాడులను సహించలేని లెబనాన్‌లోని హిజ్బుల్లా గెరిల్లాలు ఇజ్రాయిల్ సరిహద్దులో ప్రవేశించి ఇద్దరు ఇజ్రాయిల్ సైనికులను బందీలుగా పట్టుకుపోయారు. ఇలాంటి అవకాశం కోసం ఎదురు చూస్తున్న తోడేళ్ల వంటి ఇజ్రాయిల్ ముష్కరులు లెబనాన్‌పై జూలై 12 నుండి దాడులు చేస్తున్నారు. ఉగ్రవాదులనుండి రక్షణ పేరుతో మారణకాండకు దిగారు. దానికి అమెరికా, బ్రిటన్ సంపూర్ణ మద్దతు ఇస్తున్నాయి. అవసరమైన ఆధునిక మారణాయుధాలను టన్నులకొద్దీ సరఫరా చేస్తున్నాయి. కిడ్నాపైన ఇజ్రాయిల్ సైనికులను విడిపించేందుకు అనేక మార్గాలు ఉన్నాయి. ఐక్యరాజ్యసమితి ఉంది. వాటిని పట్టించుకోకుండా అమెరికా అండతో ఇజ్రాయిల్ త్రిముఖదాడులకు దిగింది. క్వనా గ్రామంలో హిజ్బుల్లా స్థావరం ఉందని ఆరోపిస్తూ దాడులు చేసిన ఇజ్రాయిల్ చర్య ఒక సాకు మాత్రమే అని రెడ్‌క్రాస్ సంస్థ ప్రతినిధి వెల్లడించారు. పిల్లలు మరణించిన భవనం నుండే కాదు అసలు ఆగ్రామం నుండే హిజ్బుల్లా ఎలాంటి ఆయుధాలు ప్రయోగించలేదని స్పష్టం చేశారు. ఈ ఉదంతం తీవ్ర ఆగ్రహావేశాలను కలిగించటంతో అమెరికా విదేశాంగ మంత్రి కండోలిజా రైస్ లెబనాన్ పర్యటనను రద్దు చేసుకున్నారు. నలభైఎనిమది గంటలపాటు వైమానికదాడులను నిలిపివేస్తున్నట్లు ఇజ్రాయిల్ ప్రకటించింది. అయితే ఆచరణలో దానిని ఉల్లంఘించింది. ఆర్మీతో పాటు వైమానికదాడులను కూడా కొనసాగిస్తూనే ఉంది.

తాజా దాడుల ఆంతర్యం ?

తోడేలు కథలో మాదిరి దాడులకు అసలు కారణాలు వేరే ఉన్నాయి. సైనికుల కిడ్నాప్ అనేది ఒక సాకు మాత్రమే. ప్రపంచంలో జరిగిన ప్రతి మారణకాండ, యుద్ధాలు కుంటిసాకులతో మాత్రమే ప్రారంభమైనట్లు చరిత్ర చెబుతోంది. ఇరాక్‌లో సద్దాం హుస్సేన్ మారణాయుధాలను తయారు చేస్తున్నాడనే సాకుతోనే కదా అమెరికా ఆ దేశాన్ని ఆక్రమించింది. మొదటి ప్రపంచ యుద్ధానికి ముందు ఐరోపా సామ్రాజ్యవాదుల వివాదాలు తీవ్ర స్థాయికి చేరాయి. బోస్నియాను ఆస్ట్రియా ఆక్రమించుకుంది. ఆస్ట్రియాను దెబ్బతీసేందుకు ఎదురుచూసిన ఇతర ఐరోపా దేశాలు బోస్నియా టెర్రరిస్టుల చేత ఆస్ట్రియా రాజరిక వారసుడు ఆర్చిడ్యూక్ ఫ్రాంజ్ ఫెర్టినాండ్‌ను బోస్నియాలోని సరజెవో పట్టణంలో హత్య చేయించాయి. నిజానికి బోస్నియాకు పరిమితమైన స్వాతంత్ర్యం ఇచ్చేందుకు ఫెర్టినాండ్ సుముఖత వ్యక్తం చేశాడు. స్వాతంత్ర్యం ఇవ్వవద్దని ఆస్ట్రియాకు జర్మనీ మద్దతు ఇచ్చింది. దానికి వ్యతిరేకంగా బోస్నియాకు రష్యా అండగా నిలిచింది. అసలు లక్ష్యం ప్రపంచ దేశాలను ఆక్రమించుకోవటమే. హత్య ఒక సాకు మాత్రమే. రెండవ ప్రపంచ యుద్ధం కూడా కేవలం ఒక చిన్న సాకుతోనే ప్రారంభమైంది. జర్మనీలోని గెలివిట్జ్ అనే తమ రేడియో స్టేషన్‌పై పోలెండ్ సైన్యం నిత్యం దాడులు జరుపుతోందని అందువలన తాము పోలెండ్‌పై దాడి చేసినట్లు హిట్లర్ ప్రకటించాడు. పోలెండ్‌తో తమకు రక్షణ ఒప్పందం ఉంది కనుక పోలెండ్ రక్షణకు తాము పూనుకుంటున్నట్లు బ్రిటన్, ఫ్రాన్స్ యుద్ధ ప్రకటన చేశాయి. అదే ప్రపంచ యుద్ధంగా మారింది. ఇప్పుడు కూడా పశ్చిమాసియాలో అదే జరుగుతోంది. ఈ పరిణామాలు ఏ రూపం తీసుకుంటాయోనన్న ఆందోళన అరబ్బుదేశాలలో ఉంది.

అమెరికా ఎందుకు బలపరుస్తోంది ?

అమెరికా వేసిన భారీ పథకం ప్రకారం పశ్చిమాసియాలోని చమురు సంపదలన్నీ దాని పరంకావాలి. అందుకుగాను ఇరాక్‌లో ఆటంకంగా ఉన్న సద్దాం హుస్సేన్ అడ్డుతొలగించుకుంది. ఇప్పుడు కొరకరాని కొయ్యగా ఇరాన్ తయారైంది. దానిని కూడా అదుపులోకి తెచ్చుకునేందుకు చేసిన సామ, దాన యత్నాలు బెడిసి కొట్టాయి. బేధ యత్నాలలో భాగంగా ఇరాన్‌కు మిత్రదేశాలుగా ఉన్న భారత్‌వంటి వాటిని విడదీసేందుకు ఒకవైపు ప్రయత్నిస్తూనే మరోవైపు దండోపాయానికి అవసరమైన ఏర్పాట్లు చేసుకుంటోంది. ఇరాన్ అణుబాంబులు తయారు చేస్తున్నదనే తప్పుడు ప్రచారం ప్రారంభించింది. అణుకేంద్రాల తనిఖీకి అనుమతించకపోతే అవసరమైతే దాడులు చేస్తామని బెదిరిస్తోంది.

హిజ్బుల్లా అంటే ఏమిటి ?

హిజ్బుల్లా అంటే దేవుడి పక్షం అని అర్ధం. ఇజ్రాయిల్ 1982లో లెబనాన్ ఆక్రమణకు పూనుకుంది దానికి వ్యతిరేకంగా హిజ్బుల్లా ఏర్పడింది. దానికి శిక్షణ ఇచ్చింది యాసర్ అరాఫత్ నాయకత్వంలోని అల్ ఫతా. హిజ్బుల్లా లెబనాన్ పార్లమెంట్‌లో 14 స్థానాలను, క్యాబినెట్‌లో ఇద్దరు మంత్రులను కలిగి ఉంది. ఒక టీవీ ఛానల్, అనేక పాఠశాలలు, ఆసుపత్రుల వంటి వాటిని నిర్వహిస్తోంది. గెరిల్లా దళాలను కూడా కలిగి ఉంది. లెబనాన్‌లోని ముస్లింలు తమను రక్షించగలిగేది హిజ్బుల్లా ఒక్కటే అనే విశ్వాసం పొందింది. అందుకే హిజ్బుల్లా ఉనికిని అమెరికా పట్టుకోలేకపోతోంది. పశ్చిమాసియాలోని అనేక సంస్థలలో అమెరికా, ఇజ్రాయిల్ గూఢచారులను ప్రవేశపెట్టగలిగాయి గాని ఇంతవరకు హిజ్బుల్లాలో విఫలం అయ్యాయంటే అతిశయోక్తి కాదు. ఈ పార్టీకి ఇరాన్ అన్ని విధాలుగా సహాయం అందచేయటం కూడా బహిరంగ రహస్యమే. సిరియా, లెబనాన్‌లో తమ తొత్తులను పాలకులుగా నిలబెడితే తప్ప అమెరికాకు ఇరాన్ ఆక్రమణ సాధ్యం కాదు. అందువల్లనే లెబనాన్‌ను ఏదో విధంగా రెచ్చగొడితే సిరియా, ఇరాన్ రంగంలోకి వస్తాయని ఆ సాకుతో అమెరికా స్వయంగా దాడులకు పూనుకోవాలన్నది ఎప్పుడో రూపొందించిన పథకం. హిజ్బుల్లాను ఉగ్రవాద సంస్థగా చిత్రించి ఇజ్రాయిల్ దాడి చేస్తోంది.



ఇజ్రాయిల్ ప్రాంతంలోకి అడుగు పెట్టలేదు. అయితే 1967-71 మధ్యకాలంలో ఇజ్రాయిల్ దురాక్రమణకు పాల్పడి తమ రక్షణకు అవసరం అనే సాకుతో ఈజిప్టు, సిరియా, జోర్డాన్ భూభాగాలను ఆక్రమించుకుంది.



ఐక్యమౌతున్న ముస్లింలు

విభజించి పాలించు అన్న సూత్రాన్ని అమలు జరపటంలో పశ్చిమాసియాలో సామ్రాజ్యవాదులు కొంతమేరకు సఫలీకృతం అయినా అది కూడా పని చేయదని తాజా పరిణామాలు వెల్లడిస్తున్నాయి. ఇస్లాంలోని ప్రధాన తెగలైన షియా, సున్నీలను ఒకరిపైకి మరొకరిని రెచ్చగొట్టటం ద్వారా తమ పబ్బంగడుపుకున్న శక్తులకు ఇప్పుడు ఐక్య ప్రతిఘటన ఎదురుకావటం మంచి పరిణామం. పాలస్థీనాలో సున్నీ హమస్ పార్టీని, లెబనాన్ షియా హిజ్బుల్లాను అణచేందుకు ఏకకాలంలో ఇజ్రాయిల్ ప్రయత్నిస్తున్నది. హమస్‌కు మద్దతుగానే హిజ్బుల్లా ఇజ్రాయిల్ సైనికులను బందీలుగా పట్టుకున్నది. ఈజిప్టులోని సున్నీలు హిజ్బుల్లా షియాలకు సహాయం చేస్తున్నారు. ఇరాక్‌లో కూడా అదే పథకాన్ని అమలు జరిపిన అమెరికా అక్కడ ఎదురౌతున్న ప్రతి ఘటనకు తట్టుకోలేక పోతున్నది. అందుకు ఐక్యరాజ్యసమితిని కూడా పావుగా వాడుకుంటోంది. ఇజ్రాయిల్ సరిహద్దుల్లో ఉన్న లెబనాన్, సిరియా దేశాలు ఇరాన్‌తో సన్నిహితంగా ఉంటున్నాయి. లెబనాన్‌లో క్రైస్తవ, ముస్లిం జనాభా దాదాపు సమంగా ఉండటంతో దీర్ఘకాలం వారిమధ్య అంతర్యుద్ధాన్ని రెచ్చగొట్టిన అమెరికా చివరకు ఇజ్రాయిల్ ద్వారా దాడులు చేయించి లెబనాన్ ఆక్రమణకు పురికొల్పింది. అయితే 2000 సంవత్సరంలో ఇజ్రాయిల్ ఓడిపోయి వెనుదిరగాల్సి వచ్చింది. అయితే షీబా ఫారమ్స్ అనే ప్రాంతం ఇప్పటికీ ఇజ్రాయిల్ ఆక్రమణలోనే ఉంది. లెబనాన్‌కు మద్దతుగా వచ్చిన సిరియా సైన్యాలు ఫ్రాన్స్ మధ్యవర్తిత్వంతో లెబనాన్ నుండి ఉపసంహరించుకున్నాయి.

అమెరికా యుద్ధోన్మాదం

పశ్చిమాసియాలో ఇజ్రాయిల్‌ను పెంచి పోషించటానికి అమెరికా నానా తంటాలు పడుతోంది. న్యూయార్క్‌టైమ్స్ పత్రిక వెల్లడించిన వివరాల ప్రకారం 2001-05 మధ్య 630 కోట్ల డాలర్ల విలువగల ఆయుధాలను అమెరికా సంస్థలు ఇజ్రాయిల్‌కు విక్రయించాయి. అమెరికా ప్రభుత్వం రూపొందించిన ఫారిన్ పాలసీ ఫోకస్ అనే పత్రం ప్రకారం 2001-07 మధ్య అమెరికా మిలిటరీ సహాయం 1950 కోట్ల డాలర్లు ఉంటుంది. లెబనాన్‌పై ఇజ్రాయిల్ దాడులు ప్రారంభమైన తరువాత 21 డాలర్ల విలువగల వైమానిక ఇంధనాన్ని సరఫరా చేయాలని అమెరికా నిర్ణయించింది. ఇదంతా పశ్చిమాసియాలో 'శాంతి,భద్రతల' పరిరక్షణ పేరుతో జరుగుతోంది. అమెరికా ఇంత భారీ ఎత్తున ఆయుధాలు ఇస్తున్నప్పటికీ లెబనాన్‌లోని హిజ్బుల్లా అనే పార్టీ నిర్వహిస్తున్న గెరిల్లాల చేతుల్లో ఇజ్రాయిల్ గత పాతికేండ్లుగా చావుదెబ్బలు తింటూనే ఉంది.

ఐక్యరాజ్యసమితి వైఫల్యం

ఐక్యరాజ్య సమితి పశ్చిమాసియాలో ఇజ్రాయిల్ దాడులను అరికట్టటంలో విఫలమైంది. ప్రధాన కార్యదర్శి కోఫీ అన్నన్ ఇజ్రాయిల్-లెబనాన్ రెండింటినీ తప్పుపట్టారు. ఇజ్రాయిల్ అధిక బలాన్ని వినియోగిస్తోందని పేర్కొన్నారు. లెబనాన్‌పైకి అవసరమైతే నాటో దళాలను వినియోగించాలనే వార్తలు వెలువడ్డాయి. అలాంటి అవసరం వస్తే తమ వంతు దళాలను పంపుతామని ఆస్ట్రేలియా ప్రకటించింది. లెబనాన్‌పై జరుగుతున్న తాజా దాడులను ఇజ్రాయిల్ కమ్యూనిస్టుపార్టీతో సహా 62 కమ్యూనిస్టుపార్టీలు ఖండించాయి. అనేకచోట్ల యుద్ధ వ్యతిరేక ప్రదర్శనలు జరుగుతున్నాయి. నిజానికి సౌదీ అరేబియా ఇంధన సరఫరాను నిలిపివేస్తామని ప్రకటిస్తే సాయంత్రానికి అమెరికా, ఇజ్రాయిల్ దిగి వస్తాయి. ప్రస్తుతం జరుగుతున్న ఇంధన ఉత్పత్తిలో అగ్రస్థానంలో ఉన్న దేశాలు లేదా ఒక దేశం అయినా ఐదుశాతం గనుక తగ్గించిన పక్షంలో బ్యారెల్ ధర 125 డాలర్లకు చేరి అమెరికా ఆర్థిక వ్యవస్థ కుప్పకూలి పోవటం ఖాయం. అయితే ఈజిప్టు, సౌదీ అరేబియా వంటి దేశాల పాలకులు అమెరికాకు అనుకూలంగా ఉన్నప్పటికీ ప్రజలు మాత్రం తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారు. అనేక దేశాలలో పెద్ద ఎత్తున ప్రదర్శనలు జరిపి తమ నిరసన వ్యక్తం చేస్తున్నారు. చివరికి ఇజ్రాయిల్, అమెరికాలో సైతం భారీ ప్రదర్శనలు జరిగాయి.

ఇజ్రాయిల్ దుష్ట చరిత్ర

పశ్చిమాసియా చరిత్రను అవలోకిస్తే దురాక్రమణదారుగా, మారణహోమం గావిస్తున్న శక్తిగా ఇజ్రాయిల్ మాత్రమే కనిపిస్తుంది. పాలస్థీనాను చీల్చి ఇజ్రాయిల్‌ను ఏర్పాటు చేయాలని 1948లో ఐక్యరాజ్యసమితి చేసిన తీర్మానాన్ని అమలు జరిపినపుడు ఇజ్రాయిల్ మూకలు పాలస్థీనా భూభాగాన్ని ఆక్రమించుకున్నాయి. అప్పుడు సైనిక జోక్యం చేసుకున్న ఈజిప్టు, జోర్డాన్, సిరియా సైన్యాలు

యుద్ధం వద్దే వద్దు

అవసరం లేకపోయినా యుద్ధం దాదాపుగా ముగిసిన సమయంలో ప్రపంచాన్ని తన ఆయుధ శక్తితో బెదిరించేందుకు, అది ఎంతటి మారణ హోమం సృష్టించేందుకు పనికి వస్తుందో రుజువు చేసుకొనేందుకు అమెరికా ఆగస్టు ఆరున తొలిసారిగా జపాన్‌లోని నాగసాకి పట్టణంపై అణుబాంబును ప్రయోగించింది. దాని పర్యవసానాలు ఇప్పటికీ జపనీయులు అనుభవిస్తూనే ఉన్నారు. ఇప్పుడు అమెరికా, దాని తొత్తు ఇజ్రాయిల్ అణుబాంబులను ప్రయోగించటం లేదుగాని నాటి నాగసాకి బాంబుకంటే ఎక్కువ నష్టం కలగచేసే ప్రమాదకరమైన బాంబులను వేస్తూ సర్వనాశనానికి పూనుకున్నాయి. అందుకే బలిపీఠంపై ఉన్న లెబనాన్‌పైనే కాదు, ప్రపంచంలో ఎక్కడా యుద్ధాలు, దాడులు వద్దే వద్దంటూ అందరూ ఎలుగెత్తి చాటాలి, వినకపోతే నిలువరించేందుకు శాంతి ఉద్యమాన్ని నడపాలి.

*

ఆరోగ్యం

వృద్ధాప్యంలో వచ్చే రుగ్మతలు

డాక్టర్ వి.ఎస్.నటరాజన్

వయసు మళ్ళిన వృద్ధులకు ప్రత్యేక సమస్యలు, బాధలూ ఉంటాయి. వాటిని వీరు నిర్దిష్టంగా డాక్టరుకు చెప్పలేక పోతారు. ఒకటి చెప్పాలనుకొని మరొకటి చెప్పేస్తారు కూడా. కనుక వైద్యుడు తన వద్దకు వచ్చే వృద్ధుల రుగ్మతలను ఓపిగ్గా విచారించి తెలుసుకోవలసి వుంటుంది.

మునలితనంలో రోగ లక్షణాలు విభిన్నంగా వుంటాయి. గుండెనొప్పి లేకుండానే గుండెపోటు రావచ్చు. కడుపునొప్పి లేకుండానే పిత్తాశయంలో రాళ్ళు ఏర్పడవచ్చు. జలుబు, దగ్గు పెద్దగా లేకుండానే క్షయ వ్యాధి దాడి చేయవచ్చు. ఇలాంటి వాటిని కనుగొనడం వయోవృద్ధుల్లో వైద్య విజ్ఞానం (జెరియాట్రిక్ మెడిసిన్) అభ్యసించిన వైద్యులకే సాధ్యం. వృద్ధాప్యం రాగానే రెండువిధాల మార్పులు శరీరంలో గోచరిస్తాయి.

1. వృద్ధాప్యంవల్ల కలిగే పరిణామాలు.
2. పలు రకాల రోగాలు.

ఈ రెండింటి మధ్య వున్న తేడాలను జెరియాట్రిక్ డాక్టర్ సులభంగా తెలుసుకోగలుగుతారు. ఉదా: వణుకు అనేది వృద్ధాప్యంవల్ల లేదా పార్కిన్సన్ వ్యాధివల్ల రావచ్చు. జ్ఞాపకశక్తి కోల్పోవడం కూడా వృద్ధాప్యం కారణంగా లేదా ప్రజ్ఞాపతనం వల్ల కూడా రావచ్చు. వృద్ధులను బాగా పరిశీలిస్తే ఈ కింది సమస్యలతో సతమవుతూ వుండటాన్ని గమనించవచ్చు.

1. మానసిక అనారోగ్యం,
2. శారీరక అనారోగ్యం.
3. ఇతరులపై ఆధారపడి వుండడం
4. ప్రతికూల కుటుంబ పరిస్థితి.

జబ్బుచేసిన వృద్ధుని లక్షణాలు ఇలా వుంటాయి.

1. అనేక రకాల వ్యాధులు దాడి చేస్తాయి. అందులో దీర్ఘకాల రోగాలెక్కువ. 2. రోగ లక్షణాలు ఒక్కొక్కరిలో ఒక్కోరకంగా వుంటాయి. 3. కంటికి కనపడని జబ్బులతో బాధపడ్తూ ఎన్నో రకాల మందులు వాడుతుంటారు. 4. పూర్వస్థితికి చేరుకోలేని వారెక్కువ.

5. పునరావాసం అవసరమౌతుంది. 6. రుగ్మతలు తగ్గనందున వేరేవేరే డాక్టర్లను ఆశ్రయిస్తుంటారు.

7. కుటుంబీకుల నిర్లక్ష్యం, ఆర్థిక సమస్యలవల్ల వీరికి చికిత్స చేయించుకోవడమూ క్లిష్టమైందే.

8. అనేక రుగ్మతలకు పలు మందులు ఒకేసారి వాడాలివుంటుంది. కొన్ని మందుల దుష్ఫలితాలు రోగాలకన్నా భయంకరంగా వుంటాయి. నిజానికి ప్రారంభదశలో వున్న మధుమేహం, అధిక రక్తపోటు, కీళ్ళ నొప్పులు మొదలైన కొన్ని జబ్బులకు మందుల్లేకుండానే చికిత్స చేయవచ్చు.

వయసుమళ్ళినవారికి కేవలం చికిత్ససరిపోదు. వారు తమ దైనందిత కార్యకలాపాలు సజావుగా చేసుకునేటట్లు చేయటం వైద్యుల బాధ్యత. దీనిని ఒక జెరియాట్రిక్ డాక్టర్ మాత్రమే సమర్థవంతంగా నిర్వహించగలడు.

వృద్ధుల వైద్య విజ్ఞానం - భవితవ్యం

జెరియాట్రిక్ మెడిసిన్ అనే వృద్ధుల వైద్య విజ్ఞానం 1909వ సంవత్సరంలో అమెరికాలో డాక్టర్ నాష్చర్ ప్రపంచానికి పరిచయం చేశారు. 1944వ సంవత్సరం అమెరికన్ జెరియాట్రిక్ వైద్యుల సంఘం ఆవిర్భవించిన తర్వాతే ఇదో ప్రత్యేక విభాగంగా అభివృద్ధిచెందింది. 1947లో బ్రిటన్‌లో నెలకొల్పిన ఈ విభాగం చక్కగా నిర్వహించబడ్తోంది. భారతదేశంలో ప్రప్రథమంగా డా॥ ఎ.ఎస్. నటరాజన్ నిరంతర కృషి వలన మద్రాసు జనరల్ హాస్పటల్లో అవుట్ పేషెంట్ విభాగం, 1988లో వృద్ధుల ఇన్‌పేషెంట్ వార్డు ప్రారంభించబడ్డాయి. ఇది భారత వైద్యరంగంలో ఒక మైలురాయి.





ప్రస్తుతం జెరియాట్రిక్ వైద్య విభాగాలు ఢిల్లీ, ముంబాయి, వారణాసి, బెంగుళూరు, తిరువనంతపురం నగరాల్లో నెలకొల్పబడ్డాయి. మద్రాసు మెడికల్ కాలేజీలో 1996 నుంచి ఈ వైద్య విజ్ఞానంలో ఎం.డి. ఉన్నత విద్య కూడా ప్రారంభమైంది. ఇందిరాగాంధీ సార్వత్రిక విశ్వవిద్యాలయం ఈ శాఖలో డిప్లమా విద్యనందిస్తోంది. కానీ దేశంలోని అన్ని వైద్య కళాశాలల్లోను వయోవృద్ధుల వైద్యవిజ్ఞానం నేర్పించవలసి వుంది.

మనదేశంలోనే గాక ప్రపంచమొత్తంలో వృద్ధుల సంఖ్య పెరిగిపోతోంది. కనుక కుటుంబ డాక్టర్లు సైతం జెరియాట్రిక్ మెడికేర్ గురించి అవగాహన పెంచుకోవలసి వుంది. భవిష్యత్తులో ఈ విజ్ఞానం విస్తరించి వృద్ధుల హృదయ చికిత్సావిభాగం (జెరియాట్రిక్ కార్డియాలజి), వృద్ధుల మానసిక చికిత్సా విభాగం (జెరియాట్రిక్ సైకియాట్రిక్), వృద్ధుల నరాల చికిత్సా విభాగం (జెరియాట్రిక్ న్యూరాలజి) తదితర శాఖలు ఏర్పడే అవకాశం వుంది. కనుక భారతదేశంలో వృద్ధుల వైద్య విజ్ఞానానికీ, దానిని అభ్యసించే వైద్యులకు ఉజ్జ్వల భవిష్యత్తు వుందనడంలో అనుమానం లేదు.

(ఇంకా ఉంది)

కథ

వి. నాగరత్న

గౌరి రాత్రంతా ఆలోచనలతో గడపడాన తెల్లవారుజామున గాఢ నిద్రలోకి జారుకుంది. దాంతో పాపాయి పక్క తడిపినా మెలకువ రాలేదు.

"మహారాణీలా పడుకున్నావుగానీ ఇంక లేచేవు" అన్న హూంకరింపుతో ఉలిక్కిపడి గబుక్కున లేవాలనుకుందిగానీ చాలా బడలికగా వుండి కళ్ళు నులుముకోసాగింది.

ఆ కొద్ది విరామం కూడా భరించ లేకపోయిన అప్పారావు యుద్ధభూమిలో కదను తొక్కినట్లు నడిచొచ్చి "ఏమే నిర్మొహపు ముం.. ఇంకా పడుకుని చచ్చావు? పిల్ల ఉచ్చ పోసింది కూడా తెలీలేదా? ఇదొక దరిద్రపుగొట్టుముం.. ఒకట్లు, రెండులు తప్ప మరోటిలేదు దీనికి.. ఈ శనిపీనుగ పుట్టుకొచ్చాక నాకు సుఖమూ శాంతమూ లేకుండా పోయాయి" అని ఇద్దర్నీ తిట్టి గౌరి చేయి పట్టుకుని విసురుగా లాగాడు.

గౌరి తూలి పాపాయిమీద పడబోయి కంగారుగా తప్పించుకుని "చంటిదాన్ని పట్టుకు ఆ వరసన తిట్టడం నీకు బాగా అలవాటైంది, చక్కటి చుక్క పుట్టిందని సంతోషించక ఎందుకలా ఆడిపోసుకుంటావు?!" అని లేచి తడిచిన పక్కతీసి వేరొకటి వేస్తోంది.

"నోర్మూసుకో, ఈ శనిగ్రహం పుట్టాక నాకేదీ కలిసిరాలేదు. చుక్కట చుక్క, తాగడానికి చుక్క దొరక్క నే ఛస్తుంటే.. నీ.. పంది ముం.. ఇప్పుడా పనికేం తొందరొచ్చిందే? దాన్నలా తగలడనిచ్చి నా సంగతి చూడు. కాసేపది ఉచ్చలో దొర్లినంతలో కొంపలేం అంటుకోవు. ఇయ్యాల పనికి పోతున్నా" అని మరోసారి విదిలించాడు.

'ఇవాళ మంచిబుద్ధి పుట్టింది కామోసు. రెండ్రోజులు ఆటో నడపకుండా ఇంటికాడే తిష్టేశాడు. ఇష్టమైతే పోతాడు, లేదంటే ఎగ్గొట్టి కొంపలోనే తాక్కుంటూ కూసుంటాడు. సీసాలకొద్దీ తాగుతూ ఇల్లూ ఒళ్ళూ గుల్లచేసుకుంటూ ఇంకా పిల్లమీదపడి ఏడుస్తాడు. తన బద్ధకానికి, తాగుడుకూ పిల్లే కారణమని, అది పుట్టాకే డబ్బుకి ఇరకాటంగా వుందనీ అర్థంపర్థం లేకుండా వాగుతుంటాడు. ఏం మనిషో, ఎట్టా పుట్టాడో' అని పెదవి దాటకుండా సణుక్కుంది గౌరి. పెనిమిటి చేసేది అరాచకమని తెలిసినా ఎదిరిస్తే చావుదెబ్బలు తినాల్సొస్తుందనే భయంతో అణగిమణగి వుంటుంది. అతనిముందు పాపకు పాలుపట్టాలన్నా భయమే. కానీ తప్పదు. సుఖంగావుంటే నవ్వడం, ఇబ్బందిగా వుంటే ఏడవడం తప్ప మరోటి తెలీని పసికందు ఆలనాపాలనా చూడకతప్పదాయె.

ఈలోపు పాపాయి ఆకలితో రాగంతీయసాగింది.

తల్లి ప్రాణం ఉసూరుమన్నా 'కాసేపు ఏడిస్తే ఏడవనీ.. ఇపుడు దానిదగ్గరికెళ్తే జాతరైపోతుంది. ముందు ఈ పనైపోతే చిన్నమ్మ సంగతి చూడొచ్చు' అనుకుని అక్కణ్ణించి కదల్లేదు గౌరి.

"దరిద్రపు ముం.. నా ప్రాణం తీయడానికి పుట్టింది. ఒకపక్కనుంచి పాలు తాగడం, ఇంకోవక్కనుంచి పాను పోయడం.. నా సంపాదనంతా దీనికే సరిపోతుంది. ఎన్ని పాలూ చాలవు.." అని తిట్టాడు అప్పారావు.

గౌరికి కళ్లలో నీళ్ళు తిరిగాయి. 'ఎంత కసాయివాడైనా తను మానేసైనా పిల్లలకు పెడదామనుకుంటాడు. బిడ్డలు ఎక్కువ పాలు తాగి ఆరోగ్యంగా వుండాలనుకుంటాడు. అలాంటిది పసిది తాగే కాసిని పాలకోసం ఏడ్చేవాడు అసలు తండ్రేనా?' అని బాధపడినా పైకి ఏమనే ధైర్యంలేక ముక్కు చీదుకుంటూ పళ్ళెంలో వడ్డించి ముందు పెట్టింది.

నణుగుతూ గొణుగుతూ తినేసి వెళ్లిపోయాక పాపకు పాలిచ్చి ఊరడించింది. గుక్కపట్టి ఏడవడాన బుగ్గలు కందిపోయాయి. ప్రేమగా ఒళ్ళంతా తడుముతూ ముద్దులుపెట్టింది.

"ఇవాళ నీ మొదటి పుట్టిన్రోజు తల్లీ.. నాకు కాకుండా ఇంకెవరికి పుట్టినా గొప్పగా వేడుక చేసుకునేవారు. నా బుజ్జితల్లీ, నీకు నేనేం చేయలేక పోతున్నానమ్మా" అంది ఆప్యాయంగా దగ్గరికి తీసుకుంటూ.



పాలతో ఆకలి తీరడాన పాప కిలకిలా నవ్వింది. ఆ బోసినవ్వులకు మురిసిపోతూ కాసేపు ఆడుకుని ఇంటిపనులన్నీ చక్కబెట్టుకుని స్నానం చేయించి, దాచిపెట్టిన కొత్త గౌను తొడిగి "ఎంత బాగున్నావే నా చిన్ని తల్లీ, నా దిష్టే తగిలేట్టుందమ్మా.. ఒద్దొద్దు నిన్నిలా తేరిపార చూడకూడదు. పద సునీతగారింటికి వెళ్ళొద్దాం" అని తలుపుకు తాళమేసి పక్క సందులో వున్న సునీత ఇంటికి దారితీసింది.

"రా గౌరీ, నీ గురించే అనుకుంటున్నాను. ఏం, రెండ్రోజులుగా రావడంలేదు?" అని కుర్చీ చూపింది సునీత.

"తెలిసిందేగా.. పనికెళ్లకుండా ఇంట్లోనే కూర్చునాడు" అంది గౌరి.

"అస్తమానం పనెగ్గొట్టి ఇంట్లో కూర్చుని, పైగా పిల్ల పుట్టాక కలిసిరాలేదంటాడా? ఇలాంటివాళ్లను ఏంచేసినా పాపంలేదు" అని, పాపవంక తిరిగి "ఏమ్మా పాలు తాగావా?" అని బుగ్గలు చిదిమి ముద్దాడింది. రెండు నిమిషాలయ్యాక లోపల్నుండి కొన్ని బొమ్మలు, రెండు గౌనులు తెచ్చిచ్చింది. అన్నీ కూడా చాలా బాగున్నాయి.

"ఎందుకండీ ఇంత ఖరీదైనవి?!" అంది గౌరి.

"ఈ మాత్రానికే సొమ్మంతా కరిగిపోతుందా? నాకెటూ పిల్లల్లేరు, దీనికైనా ఇవ్వనీ. అందునా ఇవాళ ఈ బంగారం పుట్టిన్రోజాయె" అంది.

"పరాయివాళ్లు మీరు గుర్తుంచుకున్నారు పాపాయి పుట్టిన్రోజును. సొంత తండ్రికి ఆ సంగతి జ్ఞాపకంలేదు. రోజూ తిట్టినట్లే ఇవాళా తిట్టాడు" అంది గౌరి బాధగా.

"ఈ పుత్తడిబొమ్మను తిట్టడానికి అతనికి మనసెలా ఒప్పుతోందో?!" అన్నాడు అక్కడే వున్న సునీత భర్త సుధాకర్.

"అదే విచిత్రం.. పిల్లల్ని ఇష్టపడేవాళ్లకేమో పిల్లలుండరు. ప్రతినిమిషం తిట్టిపోసేవాళ్లకేమో వుంటారు. దీన్ని మీరైనా పెంచుకోండి" అంది గౌరి కళ్ళు తుడుచుకుంటూ.

"ఆ మాట నిజమైతే ఈ క్షణమే తీసుకుంటాం. మంచి రంగు, చక్కటి రూపం.." అన్నాడు సుధాకర్.

"మీ ఆయన తాగొచ్చి గలాటా చేయడనే నమ్మకముంటే నిజంగా ఇవ్వు గౌరీ, మువ్వుల్లో పెట్టి చూసుకుంటాం. నువ్వు కావలసినపుడల్లా వచ్చి చూసుకోవచ్చు"

గౌరి నవ్వి ఊరుకుంది. పెనిమిటి గురించి ఈ విషయంలో ఆలోచించనక్కర్లేదు. పాపాయిని ఎవరికైనా ఇచ్చేస్తే బాధపడకపోగా

సంతోషిస్తాడు. కాకపోతే తనే ఇవ్వలేదు. ఎంత పేదరికమైనా కన్న మమకారం ఇవ్వనివ్వదు. గంజి తాగినా పర్లేదుగానీ పిల్ల తనతోనే వుండాలి. దాన్ని విడిచి తానుండలేదు.

ఆ సంగతి సునీత కూడా అర్థం చేసుకోగలదు కనుక చర్చను పొడిగించలేదు.

"పాపాయిని ఆశీర్వదించండి, నాకు మీకంటే కావాల్సిన వాళ్లెవరూ లేరు" అంది గౌరి.

"అవన్నీ నాకు చాతకావు గానీ ఈ బంగారుతల్లి చల్లగా వుండాలని మనసారా కోరుకుంటున్నాను" అంది సునీత పాపాయిని ఎత్తుకుని.

"నేను చేసేదేమైనా వుందా?" అనడిగింది గౌరి.

"ఆ.. మిరపకాయలు వేయించి మిక్సీలో వేయి. అలాగే కాస్త అల్లప్పచ్చడి చేసిపెట్టు. పాపకు గొట్టొస్తుందేమో నేను మేడపైకి తీసికెళ్తాను. అన్నట్లు సీసాలో పాలు కొంచెమే వున్నాయిగా, అవి పారబోసి వేడిపాలు కొన్ని పోసివ్వు" అంది సునీత.

గౌరికి ఆ ఇల్లు కొత్తేంకాదు. సునీత తాను చేసుకోలేని పనులు ఆమెతో చేయించుకుని కొంత డబ్బు చేతిలో పెడుతుంది. ఇంట్లో భర్త సరిగా డబ్బివ్వక సతాయిస్తోంటే కనీస అవసరాలు కూడా తీరక ఇబ్బందిపడుతున్న తరుణంలో మరీ అంట్లు తోమేందుకు సిద్ధపడకపోయినా పచ్చళ్ళు పట్టడం, పిండివంటలు చేయడం లాంటి గౌరవప్రదమైన పనులు చేయగలనని నిశ్చయించుకుని ఆ దగ్గర్లో వున్న మూడిళ్ళలో ఒప్పందం కుదుర్చుకుంది. తక్కిన రెండిళ్ళలో కంటే సునీత ఇంట్లో ఆమెకు చొరవ ఎక్కువ. అందుక్కారణం ఆవిడ 'ఏదో పనిచేసే మనిషి' అన్నట్లుగాక ఎంతో అభిమానంగా వుంటుంది. ఈ పనులేవీ కూడా నిత్యం వుండేవి కావుగనుక నెలజీతంలా ఠంచనుగా డబ్బొచ్చి చేతిలో పడకపోయినా కొన్ని అవసరాలయినా తీరుతూ కొంత వెసులుబాటుగా వుంది. ఇందులో మరో చిక్కు కూడా వుంది. ఈ సంగతి అప్పారావుకు తెలియకూడదు. తెలిస్తే నాలుగు తన్ని ఆ కాసిని పైసలూ లాక్కుని తాగొస్తాడనే భయంతో గుట్టుచప్పుడుగా చేస్తోంది. అతను పని మానేసి ఇంట్లోనే వున్నట్లయితే, గౌరి వీలుచూసుకుని చాటుగా కాసేపు వెళ్లిరావడమో లేదా ఆవేళ మానేయడమో చేస్తుంది.

పాలసీసాను, పాపను తీసుకుని సునీత మేడమీదికి వెళ్లగా గౌరి పనుల్లో పడింది. ఆయా పనులు సాధ్యమైనంత వేగంగా చేసినా గంటకు పైగా పట్టింది. ఈ లోపు పాప నిద్రపోతే సునీత పడుకోబెట్టింది.

"పాతచీరో, దుప్పటో ఇవ్వండి పాపను చుట్టి తీసికెళ్తాను, ఈ కారపు ఒంటితో పసిదాన్ని ఎత్తుకోవడం మంచిది కాదు" అంది గౌరి.

నిజమేనంటూ సునీత ఒక దుప్పటివ్వగా గౌరి పాపను జాగ్రత్తగా తీసికెళ్లింది.

కారం పట్టడాన ఒళ్లంతా చిటచిటతో మంటగా వుండి మరోసారి స్నానం చేసి పాపక్కూడా చేయించింది. రాగిపిండి ఉడికించి పాలతో కలిపి పాపకు తినిపించింది. కడుపు నిండి పాపాయి కేరింతలు కొడుతుంటే చాపమీద వుంచి బట్టలు ఉతకడం, గిన్నెలు కడగడం, ఇల్లు సర్దడం, చిరిగిన చీరలు కుట్టడం - ఇలా ఒక్కో పనీ చేసుకోసాగింది. మధ్యమధ్యలో పాపాయి దగ్గుతుంటే పెద్దగా పట్టించుకోలేదు కానీ రాత్రయ్యేసరికి దగ్గు ఎక్కువవడమే కాక ఆయాసపడసాగింది.

'అయ్యో చిన్నితల్లీ, ఏమైందమ్మా? కారపు ఒళ్లు తాకకుండా జాగ్రత్తగా తెచ్చాను కదమ్మా. అయినా గొట్టు తగిలిందా లేక మామూలుగా రావాల్సి వచ్చిందా?' అని మథనపడుతూ అంతకుముందు దగ్గుకోసమిచ్చిన మందుంటే వేసింది. పాపాయి మగతగా నిద్రపోవడంతో 'హమ్మయ్య' అనుకుని సేదతీరింది.

రాత్రి పదకొండుగంటలకు అప్పారావు పీకలవరకూ తాగి ఇల్లు చేరాడు. తూలుకుంటూ పడుతూ లేస్తూ వచ్చి "నువ్వేం ఆడముం..వే? మొగుడొచ్చేదాకా ఆగాలనే ఇంగితజ్ఞానం కూడాలేదు.. సిగ్గులేకుండా తిని తొంగున్నావు?! నేను సంపాదించి పడేస్తుంటే చీకూచింతా ఏం తెలుస్తుందిలే ముదనష్టపుముం.." అంటూ నానా చెత్తా వాగుతుంటే గౌరికి బాధ కలిగినా బదులు చెప్పలేదు. ఎప్పుడూ వుండే యాగమే గనుక అలవాటైపోయింది. మౌనంగా లేచి రెండు పళ్లాల్లో వడ్డించడం చూసి "ఓహో, నువ్వింకా తినలేదా? అయితే పరవాలేదు" అంటూ రెండు ముద్దలు తిన్నాడో లేదో భళ్లున వాంతైపోయింది. అదంతా శుభ్రం చేసేసరికి గౌరికి వెగటుగా అనిపించి తినాలనిపించలేదు. పళ్లెంమీద మూత పెట్టేసి వచ్చి పాప దగ్గర కూర్చుంది.

పాపాయి తిరిగి దగ్గుతుంటే ఆ మందు మరోసారి వేయొచ్చో లేదో అర్థంగాక, ఎక్కువైతే ఏంచేయాలో పాలుపోక భయంతో తల్లడిల్లుతూ ఊరుకోబెడుతోంది.

"ఏమొచ్చింది దరిద్రపు మొహానికి? ఏ నక్షత్రాన పుట్టిందోగానీ కొంపకు అరిష్టం చుట్టుకుంది. ఇది పుట్టినకాణ్ణించి చేతిలో డబ్బులే వుండటంలేదు" అంటూ వీరంగం చేశాడు అప్పారావు.

"దానికసలే ఒంట్లో బాగాలేదు, దాన్నెందుకు ఆడిపోసుకుంటావు? నువ్వు ఆటో నడపకుండా ఇంట్లో కూర్చుంటే పైసలెక్కణ్ణించి ఊరొస్తాయి?" అంది గౌరి తమాయించుకోలేక.

"నోర్మూయవే ముదనష్టపు ముం.. అది పుట్టినప్పట్నించే నాకు దరిద్రం దాపురించింది. సరైన గిరాకీ దొరక్కే నేను పనికి వెళ్లడంలేదు. ఈ తాగుడు కూడా అది పుట్టాకే ఎక్కువైంది"

"ఎందుకలా ఆడిపోసుకుంటావు? అది నిన్ను తాగమందా? చంటిబిడ్డ దేవుడితో సమానమంటారు, నోటికొచ్చినట్టు మాట్లాడకు" అంది గౌరి నెమ్మదిగా.

"ఎక్కువ మాట్లాడావంటే చంపి పాతరేస్తా జాగ్రత్త.. మొగుడికంటే అదెక్కువైందా నీకు? ఈ నష్టజాతకురాలు పుట్టకపోతే ఎంత బాగుండేదో అని బాధపడుతుంటే నీతిసూత్రాలతో రెచ్చగొడుతున్నావు" అని పెద్దపెట్టున అరిచాడు. గౌరి భయపడటం సంగతలా వుంచి ఆ అరుపులకు పాపాయి జడుసుకుని

ఏడ్పు లంకించుకుంది.

అంతే ఊహించని పరిణామంగా అప్పారావు ఒక్క అంగలో అక్కడికొచ్చి పాపాయిని ఎత్తి నేలకేసి కొట్టాడు. ఒక క్షణం బిత్తరపోయిన గౌరి "అయ్యో పిల్లను చంపుతావా, ఏంటి?" అని పెడబొబ్బలు పెట్టింది. మరుక్షణంలో తారాస్థాయిలో ఏడుస్తోన్న పాపాయిని చేతిలోకి తీసుకుని వున్నపళాన బయటికొచ్చేసి పక్కింటి సౌభాగ్యం సాయంతో కొద్దిదూరంలో వున్న ప్రైవేటు నర్సింగ్‌హోముకు ఆటోలో వెళ్లింది. వాళ్లు విషయం తెలుసుకుని "ఇలాంటి కేసులు మేం టేకప్ చేయం. ఒకవేళ పాప చనిపోతే రిస్కవుతుంది. దయచేసి గవర్నమెంట్ హాస్పిటల్‌కి తీసికెళ్లండి" అని చెప్పారు.

పాప చనిపోవడం అనే మాట వినగానే గౌరి నిగ్రహం తప్పింది. మౌనంగా కన్నీరు కారుస్తోన్న ఆమె పెద్దపెట్టున ఏడ్చేసింది. సౌభాగ్యం ఎంత ఓదార్చినా లాభంలేకపోయింది. "పాపకేమైనా అయితే నేను తట్టుకోలేను" అంటూ ధారాపాతంగా కన్నీరు కారుస్తూ రోదించసాగింది.

"ఊరుకో గౌరీ, పాపకు ఏం కాదు.. నువ్వు భయపడకు. దగ్గరే కదాని నేను హడావిడిగా వచ్చాను. ఇపుడు గాంధీ హాస్పిటల్ వరకూ అంటే ఆడవాళ్లం మనిద్దరమే వెళ్లడం అంత మంచిది కాదు. గబుక్కున ఇంటికెళ్లి మా ఆయన్ని తోడుతీసుకుని వెళ్దాం. ఎంతైనా మగవాళ్లుంటే ధైర్యంగా వుంటుంది" అంది సౌభాగ్యం.

గౌరి అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని కూర్చుంది. పాప గుక్కపట్టి ఏడుస్తోంటే ఎలా ఓదార్చాలో వారిద్దరికీ అంతుచిక్కలేదు. ఆటో ఐదునిమిషాల్లో వెనుతిరిగి ఇంటికొచ్చింది.

సౌభాగ్యం భర్తను లేపేందుకు వాళ్ల ఇంట్లోకి వెళ్లగా గౌరి ఇందాక కంగారులో మర్చిపోయిన పాలసీసాకోసం తమ ఇంట్లోకి వెళ్లింది.

అప్పారావు చేసిన పనికి పశ్చాత్తాపం చెందకపోగా చింతనిప్పుల్లాంటి కళ్లతో కసాయితనాన్ని వెళ్లగక్కుతూ "ఈ దరిద్రపుముం.. ఇంకా బతికేవుందా? ఇది ఛస్తేగానీ పీడా విరగడవదు" అంటూ గౌరిచేతిలోంచి పాపను లాక్కుని మళ్లీ నేలకేసి కొట్టాడు. ఈసారి పాపాయి కిమ్మనలేదు. నెత్తుటిమడుగులో శవంగా మారి అప్పారావు ఉన్మాదాన్ని చల్లార్చింది. గౌరి ఒక గావుకేకపెట్టి కుప్పకూలి పడిపోయింది.

*

సెన్సూ కామన్ సెన్సు

మొలకలపల్లి కోటేశ్వరరావు

"ఈ కాఫీ... నీ ముఖంలా ఎంత కమ్మగా ఉందో?! ఎప్పుడైనా కాఫీ పెట్టిన ముఖమైతే కదా...! తాగిన ముఖమైతే కదా...! ఛీ... ఛీ... నీ ముఖం చూస్తేనే అసహ్యమేస్తోంది. ఫో అవతలికి..." సాయంత్రం ఆఫీసయిపోయిన తర్వాత ఊళ్ళో పెత్తనాలు చేసి, చాలా ఆలస్యంగా ఇంటికి వచ్చిన రాజారావు, ఆప్యాయంగా కప్పు అందించిన భార్య రజనితో ఆ కాఫీ తాగుతూ చిరాగ్గా ముఖం చిట్లించుకుని అన్న మాటలివి.

రజని మారు మాట్లాడకుండా తలవంచుకుని వంటింట్లోకి వెళ్లి పోయింది.

పిల్లలు అమూల్య, శాండిల్య బిక్కుబిక్కుమంటూ వుస్తకాలు ముందేనుకుని వాటి వైపూ, తండ్రి వైపూ మార్చిమార్చి చూస్తున్నారు.

"ఛీ ఛీ... ఇంట్లో ఉండాలంటేనే చీదరపుడుతోంది" అంటూ రాజారావు బట్టలు మార్చుకుని వీధిలోకి వెళ్లిపోయాడు.

అలా వెళ్లిన రాజారావు అరగంటలో అరపెట్టె సిగరెట్లు తగలేసి తిరిగి ఇంటికి చేరుకున్నాడు. స్నానం చేసి భోజనానికి కూర్చున్నాడు.

తినే దగ్గర మళ్లీ యుద్ధం రానున్నదని ముందే గ్రహించిన రజని ఆ రెండో యుద్ధానికి సంసిద్ధంగా ఉంది.

"ఈ కూరలు కుక్కలు కూడా తినవు... ఛీ... ఛీ..."

"ఒకవైపు తింటూనే ఉన్నావు కదా... ఎందుకా మాటలు?"

"ఏమైనా రుచీ... పచీ... ఉన్నాయా? ఉప్పు ఉంటే కారం ఉండదు... కారం ఉంటే ఉప్పు ఉండదూ!"

"నాకు చేతనైనట్లు చేశాను. ఇంతకంటే బాగా చేయడం నాకు రాదు. ఇష్టమైతే తిను. కష్టమైతే మానేయ్"

"కూడు తినక తప్పదుగా"

"అలాంటప్పుడు ఇష్టపడే తిను. అసలు నువ్వు నా వంటకు వంక పెట్టకుండా ఎప్పుడున్నావు? ఏరోజు తిన్నావు?"

"మాటకు మాట ఎదురు చెప్పడం బాగా నేర్చుకున్నావు"

"ఏమంటున్నా పడుండటానికి ఇక్కడ తేరగా ఎవరూ లేరు. ఒకటి అనడమెందుకు? నాలుగు కాయడమెందుకు?"

"అంటే నేనొకటంటే నువ్వు నాలుగు అంటావా?"

"ఏం? ఎందుకననూ నీ గొప్పతనమేంటో? అయినా ఎంత గౌరవం, మర్యాదా ఇచ్చినా నిలుపుకుంటున్నావా? ఏ మాటపడితే ఆ మాట అంటున్నావ్... ఏ కూతపడితే ఆ కూత కూస్తున్నావ్!"

"ఏంటే, నేను కూస్తున్నానా? నీకు మాటలు చాలవు, తన్నులే సరి" అంటూ రాజారావు లేచి రజని జుట్టు పట్టుకున్నాడు వంగదీసి కొడదామని.

రజని ఏమాత్రం తగ్గకుండా చేతిలో ఉన్న గరిటెతో అతని చేతులపై కొట్టింది.

మాటల యుద్ధం ముగిసి చేతల యుద్ధం ప్రారంభంకావడంతో అప్పటివరకూ బిక్కుబిక్కుమంటూ చూస్తున్న పిల్లలు ఒక్కసారిగా బిగ్గరగా ఏడవసాగారు.

అదే ప్రేమంటే..!

పెళ్లయిన తర్వాత ఐదారేళ్లవరకూ రజని, రాజారావుల కాపురం చూడముచ్చటగా ఉండేది. ఇద్దరూ కాస్త అన్యోన్యంగానే ఉండేవారు. మనసులో ఉన్నాలేకున్నా పైకి మాత్రం ప్రేమలు ఒలకబోసుకునేవాళ్లు.

వాళ్ల ప్రేమకు ప్రతిరూపంగా ఇద్దరు బిడ్డలు పుట్టారు. కూతురు అమూల్య, కొడుకు శాండిల్య. వాళ్లను ప్రేమగా, అల్లారుముద్దుగా పెంచసాగారు.

ఇంతలో రాజారావుకి వాళ్లూరికి సంబంధించిన ఒకామెతో పరిచయం ఏర్పడి, ఆమెతో కలసి టౌన్లో మరో కాపురం మొదలెట్టాడు.

ఇక భార్యాభర్తల మధ్య రగడలు, గొడవలు, ఘర్షణలు, యుద్ధాలూ మొదలయ్యాయి.

అప్పటివరకూ హాయిగా, ఆనందంగా, ఉల్లాసంగా, ఉత్సాహంగా, స్వేచ్ఛగా, సంతోషంగా పెరిగిన పిల్లలు తల్లిదండ్రుల గొడవలతో మానసికంగా కుంగిపోవడం మొదలుపెట్టారు. వాళ్లలో అభద్రతాభావం ప్రవేశించింది. శారీరక, మానసిక ఆరోగ్యంతో పెరగాల్సిన పిల్లల్లో తల్లిదండ్రుల ప్రవర్తన కారణంగా ఒత్తిడీ, ఆందోళనా మొదలయ్యాయి.



ఇవి వాళ్ల జీవితం మీదా, భవితవ్యం మీదా బాగానే దుష్ప్రభావం చూపెడతాయి. మనసును అతలాకుతలంచేసి జీవితాన్ని అల్లకల్లోలం చేస్తాయి. అన్యోన్యంగా ఉండే దంపతుల పిల్లలు ఎలాంటి మానసిక ఒత్తిడీ, ఆందోళనా లేకుండా సంతోషంగా జీవిస్తుండగా... తల్లిదండ్రులు ఘర్షణ పడుతున్న వాతావరణంలో పెరిగిన పిల్లలు ప్రశాంతత కోల్పోతారు. సున్నితమైన వారి హృదయాలకు గాయాలవుతాయి. ఎప్పుడూ ఆందోళన పడుతూఉంటారు. మానసికంగా ఆరోగ్యకరమైన లక్షణాలు వారిలో తక్కువగా ఉంటాయి. వాళ్లు నిర్భయంగా, నిస్సంకోచంగా, స్వేచ్ఛగా పెరగలేరు.

పిల్లల కోసమైనా తల్లిదండ్రులు కొన్ని విషయాల్ని త్యాగంచేయాలి. వాళ్లకోసమైనా పోట్లాటలు తగ్గించాలి. కనీసం వాళ్లముందైనా తగాదాలూ, అరుచుకునే పరిస్థితులూ రానివ్వకూడదు.

పిల్లలకి మనమిచ్చే బహుమతి, వాళ్లకి ఎలాంటి భయాలూ, బెరుకులూ, సంకోచాలూ అంటకుండా హాయిగా, ఆనందంగా, స్వేచ్ఛగా పెరగనివ్వడమే! అప్పుడే మనం పిల్లల్ని ప్రేమించినట్లు. *

నాటకం వినోదం కాదు

జ్వాలాముఖి

జూలై నాల్గవ తేదీ ప్రదర్శించిన నాటకం "రాగరాగిణి" (1960) అమెరికా రచయిత యూజిన్ ఓనిల్ రాసిన "బియాండ్ ది హోరైజన్" నాటకానుసరణ చేసింది గొల్లపూడి మారుతీరావు. ఆనాడు 'సన్మానితుడు' నాటకం గురించి నాలుగు మంచి మాటలు చెప్పేబదులు తానెలా లండన్‌లో నాటకాలు చూసింది గొప్పలు చెప్పాడు.

గ్రామీణ జీవితంలో అన్న వ్యవసాయదారుడు. తమ్ముడు చదువుకునేవాడు. మేనమామ చదువుకునే మేనల్లుడిని విదేశాలకు తీసుకెళ్లే ప్రయత్నం చేస్తాడు. వ్యవసాయదారుడు మరదలిని ప్రేమిస్తాడు. కానీ ఆ అమ్మాయి చిన్న బావను ప్రేమిస్తుంది. ఆ ప్రకారమే చదువుకునే చిన్నవాడు ఉండిపోతాడు. ప్రేమకారణంగా పెద్దవాడు వెళ్లిపోతాడు. తండ్రికిష్టం ఉండదు. చిన్నబావను మరదలు పెళ్లిచేసుకుంటుంది. తండ్రి మరణించాక వ్యవసాయం సాగదు. జీవితం చిరాకుల పాలవుతుంది. అతను క్రమంగా పనికిరానివాడిగా, అసమర్థుడిగా, రోగిష్టిగా మిగులుతాడు. విదేశాలనుండి వచ్చిన పెద్దబావ ఆర్థికసాయం చేస్తానని ముందుకొచ్చినా వద్దంటాడు.

ఇందుకు నొచ్చుకుంటుంది తల్లి. భావుకుడు, సాత్వికుడు, కాయకష్టం తెలియని అర్భకుడు వ్యవసాయం చేయలేక అసమర్థత మోయలేక మంచాన పడతాడు. ప్రేమదంపతులు గాయపడిన సహచరులవుతారు. చివరికి అమ్మాయి తండ్రి ఇప్పుడో అప్పుడో అనే భర్తతో కాపురం కన్నా నిన్ను నిజంగా ప్రేమించిన పెద్దబావను పెళ్లి చేసుకోవడం మంచిదని సలహా ఇస్తాడు. అందుకు కూతురు రెచ్చిపోయి అతణ్ణి కాల్చేయాలని చూస్తుంది. ఇద్దరు సోదరులమధ్య ఒక స్త్రీని చిత్త స్థైర్యంతో నిలబెట్టేబదులు కోపతాపాలకు ఆవేశాలకు బలై దుర్భాషలాడేట్లు చేస్తాడు రచయిత. పశ్చాత్తాపపడుతున్నట్లు స్త్రీ పాత్రను కుంగదీశాడు రచయిత. విడాకులు సహజమైన పాశ్చాత్య దేశాలకథ మన గ్రామాలకు వచ్చేసరికి అంతస్వార్థంగా ఆలోచించదు. అందునా ప్రేమించి పెళ్లిచేసుకున్నవారు పరస్పరం అనురాగంగా ఉంటారు. ఉండాలి. అనుమానాలు కలిగేట్లు డైలాగులు గుప్పించడం రచనోద్దేశాన్ని వాచ్యం చేయడమే కాగలదు. నాటకం విషాదాంతం అవుతుంది. భర్త చనిపోతాడు. భార్య శాపగ్రస్తురాలవుతుంది. విదేశాల్లో అన్న పాత్ర ముగుస్తుంది. విదేశాలకు తీసుకెళ్లిన మేనమామ తెరమరుగవుతారు. స్త్రీపాత్ర శాపగ్రస్తంగా మిగిలిపోయింది. ఇలా స్త్రీపాత్రలను శాపగ్రస్తం చేయడం ప్రాసంగికం కాదు. రచయిత విజ్ఞత బాధ్యత.

జులై ఐదునాడు ప్రదర్శించిన నాటకం 'దొంగవీరుడు' (1958) రచయిత కొడాలి గోపాలరావు (1925-96) ఆస్తికోసం అన్నకుమారుడిని హత్యచేయడానికి పన్నే యజమాని కుట్రల నాటకం-పెద్దమనుషులు ఆస్తికోసం ఏమైనా చేస్తారని నేరస్తులుగా జీవించేవారు. ఒకపిల్లవాడి ప్రాణం కాపాడడానికి ఎంతకైనా సాహసించి నీతిని నిలబెడతారని దీని సారాంశం చెప్పుకోదగ్గ గొప్ప విషయమేమీ లేదు.

జులై ఆరున ప్రదర్శించిన నాటకం 'గాలివాన' (1970) రచయిత ఆర్‌వీఎస్ రామస్వామి. ఈ నాటకాన్ని సమర్థవంతంగా ప్రదర్శించడంలోనూ, దర్శకత్వం వహించడంలోనూ పేరుపొందిన భానుప్రకాశ్‌కు, నూతన ప్రసాద్‌కు సన్మానం చేశారు. నాటక పరిచయం కూడా నూతన ప్రసాద్ చేశాడు. 'అధికార వికేంద్రీకరణ'తో వచ్చిన జిల్లా పరిషత్తులు, పంచాయితీ బోర్డులు లాంటి స్థానిక సంస్థలు వెలిశాక, పల్లెసీమలు ఏవిధంగా ముఠాలకు, తగాదాలకు ఆలవాలమై రాగద్వేషాలు పెరిగి ఎన్నికలకోసం దగ్గరివారు ఎలా దూరమైందీ ఒకర్నొకరు ఎలా మట్టుబెట్టుకున్నదీ ఈ నాటక సారాంశం. ఎన్నికలు ప్రజాస్వామ్యానికి నాగరికత పంటగా రావడం కన్నా, కుత్తుకలు కోసుకునే దుర్మార్గంగా వస్తున్నాయి.

సాయిబు, రామయ్యలు ఇరుగు పొరుగువారేకాదు, ఆ గ్రామ పంచాయితీలు తీర్చే ధర్మరాజులు. మతసామరస్యం మానవవిలువలు వారి సంస్కృతి వారొక తగాదాకు తీర్పుచెప్పారంటే అది ధర్మరాజు తీర్పు అవుతుంది. అలాంటి చోట ఊరి తగాదాల్ని రెచ్చగొట్టిన దగ్గరివారే దూరమవుతారు. అన్నదమ్ములు దూరమౌతారు. ఎత్తులకు పైఎత్తులు వేసేవారే ఊరిపెద్దలవుతారు. గ్రూపు తగాదాల గాలివాన మానవత్వాన్ని ఊడ్చిపెడుతుంది. పంచాయితీ రాజ్ వచ్చాక గ్రామాల్లో నాటుకున్న రాజకీయ వైపరీత్యాలను ఈ నాటకం చూపుతుంది. స్వార్థంగా ఆలోచించేవారు బంధుత్వాలను కూడా పావులుగా చేసుకుంటారు.

జులై ఏడున 'యథా రాజా, తథా ప్రజా' (1972) నాటకాన్ని ప్రదర్శించారు. రచయిత కొర్రపాటి గంగాధరరావు (1922-86) సహకార సంఘాలు సృష్టించి లక్షలాది ప్రభుత్వనిధులు సంపాదించి సంపన్నులవుతున్న ఆసాముల, వారి మతాధికారుల, ఊరిపెద్దల మద్దతు ప్రజలు గత్యంతరం లేక అందులో చిక్కుకుని సమర్థించడం విచారణకొచ్చిన అధికార్లే ఈ కొత్త ఆసాముల కుట్రకు భయపడి పరిస్థితులకు తలవంచడం ఒక మహాపాపి మహా వ్యవహర్త అయి గ్రామాన్ని చెప్పుచేతల్లో ఉంచుకోవడం చివరకు అందరూ ఏమీ చేయలేని దశలో స్వయాన కూతురే తండ్రిని చంపి న్యాయానికి న్యాయం చేయడం సారాంశం. ప్రజల్లో చైతన్యం పెరుగుతూ ఉంది. దాన్ని సంఘటితపరిస్తే స్వార్థపరుల ఆటలు సాగవు. ఆ ధోరణి అనుసరించక ప్రజల్నే నేరస్థులుగా భావించి 'యథా రాజా, తథా ప్రజా' అనడం అవాస్తవం. ఈ దేశంలో 'కమ్యూనిజం' ప్రజలద్వారా రాదని తీర్పు చెప్పడంలో అవగాహన లేదు. ఈ నాటకం చాలా ఉద్విగ్నంగా నడిచింది. దాన్ని 1972లో తొలి ప్రదర్శనకు ఈనాటి ప్రదర్శనకు దర్శకులు డీఎస్ఎన్ మూర్తి నాటక ప్రదర్శన కళను బాగా ఎరిగినవాడు. చాలా సీరియస్‌గా నాటక ప్రదర్శన నిర్వహించే దక్షుడు.

జులై ఎనిమిదినాడు 'తరంగాలు' (1971) ప్రదర్శించారు. రచన గణేశ్‌పాత్రో. పైతరగతి, మధ్యతరగతి, కిందితరగతి వారు ఒకేసందర్భంలో ఎలా ప్రవర్తిస్తారనేది రచయిత నాటకీయత. మూడుతరగతులవారికి మూడు మూడు సన్నివేశాలు సృష్టించి మొత్తం తొమ్మిది సన్నివేశాల్లో సమాజ స్థితిగతులు ప్రదర్శించడం నాటకం కీలకాంశం. ఆర్థిక ప్రయోజనాలను బట్టే మానవ విలువలు నిర్ధారించగలం. ఆ లోతుల్లోకి వెళ్లక, సందర్భానుసారం వ్యక్తిత్వాలను, మానవ విలువలను ధృవీకరించడం అశాస్త్రీయం. మానవ స్వభావాలు సాపేక్షకాలు. ప్రయోజనాలను బట్టే పాత్రలుగా మనుషులు కదులుతారు. మనుషులను పాత్రలుగా దిగజార్చేది ఆర్థిక ప్రయోజనం.

నాటకాలను ఆరురోజులపాటు హైదరాబాదు రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించారు. నాటకప్రియులు సకుటుంబసమేతంగా వచ్చారు. ప్రతి వృత్తి వెనుక, అభిరుచి వెనుక కొందరుంటారు. అది ఆసక్తికావచ్చు గత్యంతరం లేని హాబీ కావచ్చు. ఆ కుటుంబాలవారే కనిపిస్తారు. వారు ఒక మూస ఆలోచనలకే పరిమితమవుతారు. ఆర్థిక సంక్షోభం పెరుగుతున్న సందర్భంలో 'ప్రపంచీకరణ' మన జీవిత విధానాన్ని ఆమూలాగ్రం ఆర్థిక ప్రయోజనంగా కుంచించివేస్తున్న సందర్భంలో రచయితలు 'డైలాగులు- పాత్రల - సన్నివేశాల' నాటకాల ధోరణికి స్వస్తి చెప్పి జీవితాన్ని వ్యాఖ్యానించే ఉద్యమంగా ప్రజాస్వామిక చైతన్యంగా కొత్త తరాలకు ఆత్మవిశ్వాసంగా, ప్రత్యామ్నాయ ఉనికి పోరాటంగా నాటకాలను మలచాలి. నాటకం ఉద్యమం కాననంతవరకు అది హాబీ అవుతుంది, అయింది. మృచ్ఛకటికం ఆదర్శం కావాలి. ఉన్నత సమాజసంస్కార ప్రచారమే నాటకం.

'నాటకాంతం సాహిత్యం' అంటారు. నాటకం తప్పక ఒక సందేశాన్ని ఇవ్వాలి. అది ఇతివృత్త క్రమ వికాసం కావాలి. సుఖాన్వేషణగా ఉండే శాకుంతలం కూడా చివర దుష్యంతుని నిలదీస్తుంది శకుంతల. వ్యక్తిసుఖంలో వళ్లు మరిచిన నాటి సమాజాన్ని భయంకరంగా మేల్కొనేట్లు చేస్తుంది 'మృచ్ఛకటికం'. వళ్లు మరిచే నాగరికతలో ఘోరమైన అన్యాయాలు జరుగుతాయి. అమాయకులకు ఉరిశిక్షలు పడతాయి. ఏ తప్పూ చేయనివారు బలవుతారు. ఎవరి సుడిగుండంలో వారుతప్పిపోతే వారే జలసమాధి అవుతారు. సుడిగుండాన్ని ప్రతిఘటిస్తూ ఈదాలి, పోరాడాలి. ఈ పోరాటకేకలు విని తక్కిన బాధితులు వత్తాసుగా నినాదాలు చేయరు. పీడితులు, బాధితులు కలవాలి. ఇంత పెద్ద సామ్రాజ్య వాద దేశాల 'ప్రపంచీకరణ'ను ప్రతి ఘటించాలంటే లోకంలో ఏం జరుగుతున్నదీ, ఎందుకు జరుగుతున్నదీ తెలుసుకుని చైతన్యవంతులై పోరాడాలి.

క్రీస్తుశకం ఒకటో శతాబ్దంనాటి 'మృచ్ఛకటికం' లో అమాయకుడైన చారుదత్తుడికి మరణదండన పడితే జనం తిరుగుబాటు తెస్తారు. రాజ్యం పడిపోతుంది. కొత్త ప్రభుత్వం మరణదండన రద్దు చేస్తుంది. చారుదత్తుడు బతుకుతాడు. 20వ శతాబ్ద తర్వాత రావిశాస్త్రి 'నిజం' నాటకంలో అమాయకుడు 'ఉరిశిక్ష' పాలైతే ఎవరి సుడిగుండంలో వారు బందీలవుతారు. చివరికి 'సుశీల' పాత్ర తన విముక్తిని చూసుకుంటుంది కానీ తన సన్నిహితుడి ముక్తికోసం సాహసించదు. ఇది రచయిత అపరిపూర్ణత్వం. నాటకం వినోదం కాదు, ఉద్యమం కావాలి. నాటకాన్ని వినోదం చేయాలని చూస్తుంది ప్రభుత్వం. ఆ సుడిగుండంలో పడితే నాటకం శేషం అవుతుంది.

మనసా... తెలుసా?

కౌన్సెలింగ్ సైకాలజిస్ట్, పర్సనాలిటీ డెవలప్‌మెంట్ ట్రైనర్, ఫోన్ : 9849130141

హిప్నో కమలాకర్

నేను ఇంటర్ చదువుతున్నాను. సినిమా కథలు రాస్తాను. జీవితంలో నాకేర్పడిన మొదటి కోరిక ఇదే. నా జీవిత లక్ష్యమూ అదే. ఆ గమ్యాన్ని చేరుకోవడానికి గతమూడు సంవత్సరాలుగా ప్రయత్నం చేస్తున్నాను. నాకెందుకో కాలేజీకి వెళ్లాలనిపించట్లేదు. క్లాసులు వింటున్నప్పుడూ సినిమా కథలు గుర్తొస్తాయి. ఆ ఆలోచనలు వేధిస్తాయి. అయితే నేను డబ్బులేనివాణ్ణి గనుక గమ్యాన్ని చేరుకోవాలంటే చాలా కష్టమని తెలుసు. 'డేర్ టు డ్రీమ్ ట్రై టు అచివ్' అన్నారు. నేను కలలు మాత్రమే కంటున్నాను. వాటినెలా సాధించాలో తెలియటం లేదు. కొంత డబ్బు తీసుకుని ఇంట్లోనుంచి వెళ్లిపోయాను. సినిమా పరిశ్రమకు వెళ్లాలంటే ఎలాంటి అర్హతలు కావాలి? ఎంతవరకు చదువుకోవాలి? ఎంత వయసు ఉండాలి? డబ్బు ఖచ్చితంగా ఉండాలా? అసలు ఇటువంటి లక్ష్యాన్ని పెట్టుకోవడం సబబేనా?

రవిప్రకాష్, దేవరకొండ

కథలు రాయడం అనేది నీ సృజనాత్మకతను సూచిస్తోంది. సినిమా కథలు రాయడమనేది నీలోని ఆధునిక దృక్పథాన్ని ప్రతిబింబిస్తోంది. నీ జీవన విధానం వాస్తవికతకు దూరంగా ఉంది. ఇప్పటికే ఒకసారి డబ్బులు తీసుకుని ఇంట్లోంచి వెళ్లిపోయానని రాశావు. ఇలాంటి చర్యలు నీ మీద నమ్మకాన్ని పోగొడతాయి. నీ లక్ష్యాన్ని సాధించడం నీకెంత అవసరమో, నీ తోటివారికి నీపై విశ్వాసం సడలకుండా ఉండటమూ అంతే అవసరం. ఇంటర్ చదువుతున్నావంటే నీ వయసు 17 సంవత్సరాలు ఉండవచ్చు. నువ్వు మానసికంగా పరిపక్వత చెందే దశ ఇది. పెద్దవాళ్ల సూచనలు, సహకారం ఈ వయసులో నీకు చాలా అవసరం. ముఖ్యంగా నీ కుటుంబ సభ్యుల విశ్వాసాన్ని కల్గి ఉండటం మరీ అవసరం. దానిని గుర్తెరిగి వ్యవహరిస్తేనే నీకు మేలు కలుగుతుంది. చదువుపట్ల మరింత శ్రద్ధ చూపించు. చదువులో కొనసాగుతూనే నువ్వు రాసిన కథలను దిన, వార, పక్ష పత్రికలకు పంపించు. ఇలాంటి నేపథ్యంలో రచయితగా నీ పాపులారిటీ పెరుగుతుంది. పత్రికల్లో ప్రచురించబడిన నీ కథలను చదివిన నిర్మాతలు నీ దగ్గరికే వచ్చి అడిగే పరిస్థితులు ఏర్పడతాయి. గత చరిత్ర పరిశీలించినప్పుడు రచయితలు ఈ విధంగానే సినిమా రచయితలుగా మారారు. సో, గో ఎ హెడ్.

నేను బి.కాం వరకు చదువుకున్నాను. భవిష్యత్తులో మంచి హోదాగల ఉద్యోగం చేయాలని కోరిక. కానీ ఈ మధ్య నాకు విచిత్రమైనచ భావనలు, అర్థంలేని ఆలోచనలు వేధిస్తున్నాయి. ఫలితంగా తీవ్రమైన డిప్రెషన్‌కు లోనవుతున్నాను. నేను ఉత్సాహంగా తయారై ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే ఏం చేయాలో చెప్పండి ?

రవికుమార్, వరంగల్

నిర్దిష్టమైన లక్ష్యం ఆ లక్ష్యాన్ని చేరుకోవడానికి కావలసిన ప్రణాళిక సరిగా లేనప్పుడు ఇటు వంటి సమస్యలే తలెత్తుతాయి. నువ్వేమనుకుంటున్నావో అలాగే నీ మనసు పని చేస్తుంది. నీ మనసు పని చేస్తోంది. నీ మరసుకు నేవ్వ బాస్‌వి. నువ్వేం కావాలనుకుంటున్నావో నీ మనసుకు స్పష్టంగా చెప్పుకో. దానికి ప్రణాళికను కూడా నీ మెదడుకు స్పష్టంగా అందజేయి. అప్పుడు దానికి అనుగుణంగానే నీ మనసు పరుగులు పెడుతుంది. నిన్ను లక్ష్యానికి చేరువచేస్తుంది.

సమస్యలకు ఆహ్వానం

మీకు లేదా మీవాళ్ళకు మానసికమైన సమ్యలేమైనా తలెత్తాయా? ఏం చేయాలో పాలుపోక సతమతమవుతున్నారా? అయితే వెంటనే ఆ సమస్యేంటో మాకు తెలియజేయండి. సైకాలజిస్ట్ **శ్రీ హిప్నో కమలాకర్** తగిన పరిష్కారాన్ని తెలియజేస్తారు.

మా చిరునామా: ప్రజాశక్తి ఆదివారం అనుబంధం, స్ట్రీట్ నెంబర్: 1, అశోక్ నగర్, హైదరాబాద్ - 500 020.

గోడమీది పిల్లి

సముద్రం దగ్గర నిలబడు
అలలొచ్చి నీ కాళ్లను తాకితే
సముద్రుడు నీకు
పాదాక్రాంతుడైనట్లు
అలలు తాకకుండా వెళ్ళాయా
సముద్రుడు నీకు
భయపడ్తున్నట్లు

ప్రతిరూపం

అంతున్నా ఏమీ లేదంటూ
భోరుమని ఏడుస్తూనే ఉన్నాడు
సాగరుడు
ధనికున్కి ప్రతిరూపం వాడు

కూడబెట్టిన సొమ్ము

తరతరాలుగా కూడబెట్టి, కూడబెట్టి
చెడిపోయిన ఓ సాగరమా
ఇకనైనా చిన్న చెలమను చూసైనా
బుద్ధి తెచ్చుకోరాదూ?!

-జె.కె. భారవి



ఇంతే ఇంతే..

అందమైన ఆడతనాన్ని
అనేక కళ్ళు వెంటాడుతుంటాయ్
ఆ అమ్మడే
మోడలో, యాంకరో, యాక్టరో అయితే
ఇక లక్షలకళ్ళు గుచ్చిగుచ్చి చూస్తాయి
రూమర్లు రోమింగ్ చేస్తాయి
రాజకీయంగా అందానికో ప్రత్యేకత
ఆకర్షణకో సార్థకత
ఒక్కోసారి చరిత్ర భ్రష్టుపడ్తుంది
స్త్రీని ఆరడిపెట్టే శాడిస్టులకేం కొదవ?!
వాడవాడలా నీడలా వెన్నంటి
ఆహా.. ఓహో.. రంభ.. రామచిలుక
అంటూ పొగడ్తలతో బౌండరీలు
దాటించేస్తారు
పబ్లిసిటీ పేరుతో ఎత్తి కుదేస్తారు
పొరపాటున రాంగ్ స్టెప్ పడిందో
ఇక ఆ పిల్ల తలెత్తుకు తిరగలేదు
అక్కడికక్కడ కుంగి
కృశించిపోవలసిందే.

- మంతెన

పాపాయిని పట్టుకుని
తాబేలంటారా, టూమచ్...



కొత్త పుస్తకాలు

ఒక దళారీ పశ్చాత్తాపం,

ఇది ఒక అనువాద గ్రంథం. ఆంగ్లభాషలో అమెరికా పౌరుడైన 'జాన్‌పెర్కిన్స్' దీన్ని రచించాడు. కొణతం దిలీప్ తెలుగులోకి అనువాదం చేశారు. ముప్పై అయిదు అధ్యాయాలుగా రచయిత దీనిని విభజించారు. స్వయంగా 'ఎకనామిక్ హిట్‌మాన్'గా పనిచేసి జాన్‌పెర్కిన్స్ ఈ పుస్తకం వ్రాశాడు. ప్రపంచబ్యాంక్ వంటి అంతర్జాతీయ ద్రవ్య సంస్థలు పేదదేశాల అవసరాలు ఎలా పెంచాయి, కొత్త అవసరాల్ని ఎలా సృష్టించాయి. అవి తీర్చుకోవడం కోసం అప్పులు అందజేసే కుట్ర, బహుళజాతికంపెనీల ప్రయోజనాలు అన్నింటినీ బైటపెట్టడం గురించి ఈ గ్రంథం చెబుతోంది.

ఇంకా విస్తరించి చెప్పాలంటే 'ఎకనామిక్ హిట్‌మాన్' పేరుతో ఆర్థిక దళారీలను నియమించి, అభివృద్ధి చెందుతున్న దేశాల ప్రభుత్వాధినేతల్ని ప్రలోభపెట్టి ఆయాదేశాలను అమెరికన్, సామ్రాజ్యవాదానికి బంటులుగా మార్చేసిన గుట్టువిప్పి చెప్పాడు. రచయిత పెర్కిన్స్ ఒకవిధంగా చూస్తే తాను చేసిన తప్పుల్ని గ్రహించి తన చేతికంటిన పాపాల్ని పశ్చాత్తాపంతో కడుక్కోవాలన్న ప్రయత్నమే ఈ పుస్తక సారాంశం. పరాయిదేశాల వనరులను దోపిడీ చేయడం, ఆ దేశాలు అందుకు అంగీకరించనప్పుడు ఆయాదేశాలమీద అగ్రరాజ్యతోడేళ్ల దౌర్జన్యాన్ని చూపించాడు. అదీగాక మాటవినని దేశాలమీదికి.. అది ఆఫ్ఘనిస్తాన్ కావచ్చు లేకుంటే ఇరాక్ కావచ్చు వాటిమీద విచక్షణారహితంగా బాంబుదాడులు జరిపించడం గురించి ఎంతో చక్కగా చిత్రించాడు. అగ్రరాజ్యాల అరాచక అకృత్యాన్ని దృశ్యమానం చేశాడు.

ఆమధ్య తెలుగుదేశంపార్టీ పాలనలో ప్రపంచబ్యాంకు గురించి, చంద్రబాబునాయుడు తీసుకొచ్చిన అప్పులగురించి విన్నాం, పత్రికాముఖంగా చదివాం. కాని ఈ గ్రంథంలో ఎన్నో నూతనాంశాలు చోటుచేసుకున్నాయి. కొన్ని సామాజిక, రాజకీయ కారణాలవల్ల ఈ పుస్తకం ఆంగ్లంనుండి తెలుగులోకి తర్జుమా చేయడం జరిగింది. తెల్లతోలువాళ్ల కుళ్లు, కుతంత్రాలకు అద్దం పడుతుందీ పుస్తకం. అధర్మ యుద్ధాన్ని ప్రోత్సహించినవీ, జరిపించినవీ అగ్రరాజ్యాలేనన్న నిజం ఈ గ్రంథం చదివితే అర్థమవుతుంది. చమురునిల్వలున్న నైజీరియా, వెనెజులా, ఆసియా ముస్లింలమీద పరస్పర విద్వేషాన్ని రెచ్చగొట్టారు వీళ్లు. ప్రపంచీకరణ లక్షణమది. తమ మాట వినని రాజుల్ని, దేశాధ్యక్షుల్ని చంపడానికి వెనుదీయలేదు. కారాగారంపాల్జేయడానికీ వెనుకాడలేదు. ఇలా ఎన్నో అమూల్యమైన విషయాల్ని వివరిస్తోందీ పుస్తకం.

ఒక దళారీ పశ్చాత్తాపం, కొణతం దిలీప్,
వెల: 50 రూపాయలు, పేజీలు: 166,
ప్రతులకు: వీక్షణం పబ్లికేషన్స్, మైత్రి రెసిడెన్సీ
3-6-394, స్ట్రీట్ నెం 13, హిమాయత్ నగర్, హైదరాబాద్- 29)

- డా॥ మంతెన సూర్యనారాయణరాజు

కౌముది
(కవితా సంపుటి)
ఆచార్య డా॥ నండూరి గోవిందరావు
వెల :20/-, పేజీలు : 68
ప్రతులకు :
ఆచార్య డా॥ నండూరి గోవిందరావు
1-9-113/31, విద్యానగర్,
హైదరాబాద్ - 500 044

ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమం
అనుభవాలు గుణపాఠాలు
తెలకపల్లి రవి
వెల : 5/-, పేజీలు : 32
ప్రతులకు :
ప్రజాశక్తి బుక్‌హౌస్
1-1-187/1/2,
చిక్కడపల్లి, హైదరాబాద్ - 20



ప్రాణాధారం

ఆకాశం, భూమి, నీరు, నిప్పు, గాలి - అనేవి పంచభూతాలన్నది జగద్విదితం. పంచభూతాలలో ఒకటైన నీరు ప్రాణాధారం. అటువంటి నీటి గురించి 'జలవాణి' పేరుతో 108 మంది కవుల 'జలసంధి' కవితలను ఎంఆర్‌వి సత్యనారాయణ మూర్తిగారు ఒక సంకలనంగా తీసుకురావడం మంచి ప్రయత్నమే. పెనుగొండ (పశ్చిమ గోదావరి జిల్లా) రమ్య సాహితి పక్షాన ఈ సంకలనం వెలుగులోకొచ్చింది. నీటి ఆవశ్యకతను చాటుతూ, దాన్ని పొదుపుగా ఎలా వాడుకోవాలో సూచిస్తుందా గ్రంథం. ఆద్యంతం నీటి ఊటే ఈ పుస్తకం.

కేవలం మనిషి దాహం తీర్చడానికే కాకుండా, పంటలు పండించడానికి చెట్లను పెంచడానికి, పూలు పండ్లు కాయడానికి ఉపయోగపడటంతో బాటు నేలమీద కల్మషాన్ని ప్రక్షాళన చేస్తుందీనీరు. ఈనాటికోసం నదీజల్లుల గురించిన రాష్ట్రాలు ముఖ్యంగా ఈ సంకలనం లోనికవితల్లో ఏకసూత్రత, చిక్కదనం ఉండి కవిత్వం ఒకధారగా ప్రవహిస్తున్నది.

నీటి గురించి ఆవేదనను వ్యక్తీకరించడానికి జలం అన్న పదం కలిపి పలు పదబంధాలు ఆయాకవులు తమ కవితల్లో ప్రయోగించారు. అందుకే మచ్చుకు కొన్నింటిని పరిశీలిద్దాం. జలనిధి, జలజగడం, జలదృశ్యం, జలస్వప్నం, జలలిపి, జలభేరి, జలస్పర్శ, జలఘోష, జలయుద్ధం, జలశోష, జలవర్షిణి, జలదేవత, జలయజ్ఞం ఇలా అనేకం కవితలపరంగా పరిశీలించినట్లయితే "జనీభాసాకవి జలంతో జనం కెప్పుడూ బంధమే పుట్టుకనుండి చావుదాకా ఈదరినుండి ఆదరిచేర్చేది ఆ జలమే
నీళ్లాడితేగాని నిండు స్త్రీగాని ఆడది" ఎంత చక్కగా చిత్రించారు

మరొక కవితలో చలపాక ప్రకాష్ నీళ్లు మార్కెట్ కావడాన్ని 'చల్లని గాలినిచ్చే చెట్టుతల్లిని నేలకొరిగిస్తున్నందుకు పగబట్టిందా దాహార్తిని ప్యాకెట్లులో బేరంపెట్టిన మనిషి వికృత నైజానికి శిక్షవేసిందా?' అని వర్ణిస్తారు. నీలకంఠం అనే కవి నీటి పంపిణీ గురించి తానిలా ప్రబోధిస్తారు.

'నదుల అనుసంధానం నీ తక్షణ లక్ష్యం కావాలి నేలమీదున్న ప్రతి నీటిబొట్టూ మనందరిది" అని.

యదార్థం మాట్లాడుకోవాలంటే ఈ సంకలనం ద్వారా ప్రజలకు నీటికి సంబంధించిన సమస్యలన్నీ గుర్తుకుతెచ్చి వారిని కర్తవ్యోన్ముఖులుగా చెయ్యడమే వారి లక్ష్యం. ఈ ప్రయత్నం ద్వారా నీటి సమస్యలు తీరితే ఆంధ్రులంతా ధన్యులవుతారు.

- సూర్య



జలవాణి (కవితా సంకలనం) సంపాదకుడు : ఎంఆర్‌వి సత్యనారాయణ మూర్తి
వెల: 75/-, పేజీలు : 170 ప్రతులకు : విశాలాంధ్ర బుక్ హౌస్,
ప్రజాశక్తి బుక్‌హౌస్ డి ఎం రాజేశ్వరి, జెవిఎల్-రావునగర్, పెనుగొండ , ప.గో. జిల్లా

ఊతప్పం

కావలసిన పదార్థాలు

మినపప్పు	-	ఒక కప్పు
బియ్యం	-	నాలుగు కప్పులు
పచ్చిమిర్చి తరుగు	-	ఒక స్పూన్
ఉల్లి తరుగు	-	ఒక కప్పు
జీలకర్ర	-	ఒక స్పూన్
కొత్తిమీర తరుగు	-	అరకప్పు
నూనె	-	తగినంత
ఉప్పు	-	సరిపడ

తయారుచేసే పద్ధతి

ముందుగా మినపప్పును, బియ్యాన్ని నానబెట్టుకోవాలి. బాగా నానిన తర్వాత నీరు తీసేయాలి. ఈ రెండింటినీ మిక్సీలో వేసి మెత్తగా రుబ్బి పిండినంతటినీ ఓ గిన్నెలోకి తీసుకుని ఉప్పు, జీలకర్ర వేసి బాగా కలిపి మూతపెట్టి ఓపూట అలానే ఉంచాలి. ఇలా చేస్తే పిండి బాగా పొంగుతుంది. ఈ పిండిని మందంగా పెనంపై వేసి రెండు స్పూన్ల నూనె వేయాలి. పైన చెప్పిన తరుగులను వేయాలి. బాగా కాలిన తరువాత తీసివేయాలి. నచ్చిన చట్నీతో తింటే రుచిగా ఉంటుంది.

- జ్యోతి

రుచి

బియ్యం హల్వా

కావలసిన పదార్థాలు

బియ్యం	-	రెండు కప్పులు
పంచదార	-	రెండు కప్పులు
నెయ్యి	-	ఒక కప్పు
యాలకుల పొడి	-	అరస్పూన్
జీడిపప్పు	-	పావుకప్పు
కిస్‌మిస్	-	పావుకప్పు

తయారుచేసే పద్ధతి

బియ్యాన్ని ఓ నాలుగు గంటల పాటు నీళ్లలో నానబెట్టాలి. మిక్సీలో వేసి మెత్తగా రుబ్బుకోవాలి. ఈ మిశ్రమాన్ని వడగట్టాలి. మిగిలిన పిప్పిని తీసేయాలి. పాలను ఒక గిన్నెలో తీసుకుని పంచదార కలిపి పొయ్యిమీదపెట్టి సన్నని సెగపై ఉంచాలి. అడుగంటకుండా కలియబెడుతూ ఉండాలి. బాగా ఉడికిన తరువాత నెయ్యి వేసి చిక్కగా అయ్యేంత వరకూ వుంచాలి. తర్వాత ఓ పళ్లానికి నెయ్యిరాసి మిశ్రమాన్ని దానిలో పోసి దానిపై నేతిలో వేయించిన జీడిపప్పు, కిస్‌మిస్‌లను అద్దాలి. ఏలకుల పొడి చల్లాలి. చల్లారిన తరువాత మనకు నచ్చిన ఆకారంలో ముక్కలు కోసుకోవాలి.

కలంస్నేహం

హాయ్ చిన్నారి నేస్తాలూ!

మీక్కూడా వీళ్లలాగా కలంస్నేహం చెయ్యాలని ఉందా? మరి ఆలస్యం ఎందుకు? ఒక పోస్టుకార్డు తీసుకుని మీ పేరు, వయసు, తరగతి, స్కూలు, హాబీలు, చిరునామా రాయండి. ఆ తర్వాత మీ కలర్‌ఫొటోను అతికించి పోస్టు చెయ్యండి. అంతే ఎంచక్కా ప్రచురిస్తాం. అన్నట్టు, ఈ పుస్తకాన్ని మీ స్నేహితులకూ చూపించి అన్ని విషయాలూ చెప్పండి. వాళ్లకు కూడా కలంస్నేహం చెయ్యాలని వుంటే కార్డు మీద రాసి మాకు పంపమనండే. మరి మా అడ్రస్: కలం స్నేహం, **బాలనేస్తాలు, ప్రజాశక్తి, స్ట్రీట్ నెం.1, అశోక్‌నగర్, హైదరాబాదు.**

పేరు : కలేటి రాధ
వయసు : 15 సం॥
చదువు : 9వ తరగతి
స్కూలు: ఎ.పి.టి.డబ్ల్యు.ఆర్.ఎస్ & జెసి
లక్ష్యం: టీచర్ అవడం
హాబీలు: చదవడం, టీవీ చూడడం, వాలీబాల్ ఆడడం, జాతీయ నాయకుల గురించి తెలుసుకోవడం.
చిరునామా : కె.రాధ, డాటరాఫ్ బాబురావు, ఎ.పి.టి.డబ్ల్యు.ఆర్.ఎస్ & జెసి, భద్రాచలం. ఖమ్మం జిల్లా. 507 112.

పేరు : బక్కా సాగర్‌బాబు
వయసు : 12 సం॥
చదువు : 8వ తరగతి
స్కూలు: జడ్.పి.హెచ్.స్కూల్
లక్ష్యం: ప్రజాశక్తి విలేకరి అవడం.
హాబీలు: ప్రజాశక్తి చదవడం, క్రికెట్ ఆడడం.
చిరునామా : బి.సాగర్‌బాబు, సన్నాఫ్ ఏసయ్య, సీతారామపురం (పోస్ట్ & మం), నెల్లూరు జిల్లా. 524 310.

పేరు : సారెడ్డి రాజేష్‌రెడ్డి
వయసు : 15 సం॥
చదువు : 10వ తరగతి
స్కూలు: బాలవికాస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్
హాబీలు: క్రికెట్, క్యారమ్స్ ఆడడం, ఎప్పటి పాఠాలు అప్పడే నేర్వడం.
చిరునామా: ఎస్.రాజేష్‌రెడ్డి, సన్నాఫ్ రామచంద్రా రెడ్డి, 10వ తరగతి, బాలవికాస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, ఎర్రముక్కపల్లి, కడప జిల్లా. 516 001.

పేరు : చెరుకుపల్లి జోషి రంగనాథ్
వయసు : 15 సంవత్సరాలు
చదువు : 10వ తరగతి
లక్ష్యం: సినిమాల్లో నటించడం
హాబీలు: కలంస్నేహం చేయడం, కథలు రాయడం, మ్యూజిక్ వినడం.
చిరునామా : సిహెచ్.రంగనాథ్, సన్నాఫ్ శివశంకర్ (సర్వేయర్), హౌస్ నం:10-331, మగ్బూల్ హాస్పిటల్ ఎదురు, మార్కాపురం, ప్రకాశం జిల్లా.

పేరు : డి.సతీష్‌కుమార్
చదువు : 9వ తరగతి
స్కూలు: తేజ ఇంగ్లీష్ & తెలుగు మీడియం స్కూల్
లక్ష్యం: లాయర్ అవడం
హాబీలు: స్టాంపులు, కీచెయిన్స్ సేకరణ, కలంస్నేహం చేయడం, ప్రజాశక్తి చదవడం.
చిరునామా: డి.సతీష్‌కుమార్, సన్నాఫ్ తిరుపాలయ్యశెట్టి, గరుగువీధి, వేంపల్లె, కడప జిల్లా.

పేరు : కె.చిన్నంనాయుడు
వయసు : 13 సం॥
చదువు : 8వ తరగతి
స్కూలు: జడ్.పి.హైస్కూల్
లక్ష్యం: డాక్టర్ అవడం
హాబీలు: టీవీ చూడడం, కథలు చదవడం.
చిరునామా : కె.చిన్నంనాయుడు, సన్నాఫ్ రామునాయుడు, గంగాభవాని పాలెం, కె.కోటపాడు (మం), విశాఖ జిల్లా.

పేరు : కోడిరెక్క భరత్
వయసు : 11 సం॥
చదువు : 6వ తరగతి
స్కూలు: సెంచరీ
లక్ష్యం: పెద్ద చదువులు చదివి, పెద్ద ఉద్యోగం చేస్తూ పేదలకు సహాయపడడం.
హాబీలు: క్రికెట్, క్యారమ్స్ ఆడడం, టీవీ చూడడం.
చిరునామా: కె.భరత్, సన్నాఫ్ మురళి, పాలేరు (గ్రా), ఖమ్మం జిల్లా. 507 157.

పేరు : జింకల లింగరాజు
వయసు : 16 సం॥
చదువు : 10వ తరగతి
స్కూలు: విద్యాభారతి ఉన్నత పాఠశాల
హాబీలు: కథలు చదవడం, చాటింగ్ చేయడం.
చిరునామా : జె.లింగరాజు, కేరాఫ్ కొండయ్య, హౌస్ నం: 7-696, గాయత్రి కంప్యూటర్ ఎడ్యుకేషన్ దగ్గర, బంగారుగడ్డ, మిర్యాలగూడ. 508 207.